



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 24 జూలై 2025

పేజీలు 13


# ఓం!.. భీం.. ఫట్.. స్వాహా..!




- అక్క చెల్లెమ్మ అంటూనే అడ్డమైన పనులు
- అగ్గువా, ఉచితం అంటూ చీరలతో ఎర..
- లోలోనంతా అమ్మవారి విగ్రహంతో క్షుద్ర పూజలు
- తానే కాబోయే ఎమ్మెల్యేనంటూ సొంత యూట్యూబ్ లో ప్రచారాలు
- ఈ మాయలోడి మాయలో కొందరు పోలీసులు?
- టచ్ చేస్తే అంతా మోసాలు బురిడీ వేషాలే

4 లో..

**అనంతపురం మేజర్ న్యూస్ :** తాను ఓ బ్రాండ్.. తన పేరులో ఓ బ్రాండ్ ఉందంటూనే కాళ్లకు చెప్పులు కూడా లేని స్థాయి నుండి అక్క చెల్లెమ్మ అంటూనే నాసిరకం చీరలను ఉచితం, కారు చౌక అంటూ ఎరవేస్తూ కాదు.. కాదు.. బురిడీ కొట్టిస్తూ అడ్డమైన పనులు చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ వ్యక్తి కొందరు పోలీసులను అడ్డుగా పెట్టుకుని అడ్డంగా ఎదిగిపోతున్నాడు. ఇతడు ఉమ్మడి జిల్లా అనంతపురంలో పలుచోట్ల పైపైకి క్లాత్ బిజినెస్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూనే రాత్రి సమయాల్లో మాత్రం ఓమ్ భీమ్ ఫట్ స్వాహా అంటూ క్షుద్ర పూజలు కూడా గమ్మత్తుగా కొన్ని చోట్ల అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసుకొని వెలగబెడుతున్నాడని తెలిసింది. అత్యంత విలువలతో కూడుకున్న పోలీస్ శాఖలోని కొందరు అధికారులు ఈ మాయలోడి మాయలో ఉండడంతో ఇతగాడి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుందని తెలిసింది. సొంత యూట్యూబ్ ఛానల్‌లో ఆడపడుచులకు ఏదో బాగు చేస్తున్నట్లుగా ప్రసారాలు చేసుకుంటూ నాసిరకం చీరలు, దుస్తులను ఎరవేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

## అసాంఘిక కార్యకలాపాల పట్ల సమాచారం ఇవ్వండి..

– శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి:** మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని అన్ని మండ లాల్లో అసాంఘిక కార్యకలా పాల పట్ల ఆటో డ్రైవర్లు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు ఆర్టీవో, వైద్య శాఖ అధికారులతో కలిసి భద్రత–బాధ్యత అనే అంశంపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాల పట్ల సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు ప్రయాణికుల పట్ల భద్రతతో కూడిన బాధ్యత ఉండాలని, మద్యం తో పాటు గంజాయి సరఫరా చేసే వారి వివరాలు, మహిళల పట్ల అభ్యంతరంగా ప్రవర్తించే వారి వివరాలు తమకు తెలియజేయాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ఆరోగ్య పరంగా

మిగతా 2లో

## మురడి అంజన్నకు భక్తులు రాక

5 లో

## పర్యవేక్షణ ఛీ ఛీ!

( ముందే చెప్పిన మేజర్ న్యూస్)

– గూగూడు కుల్లాయిస్వామి ఆదాయం స్వాహా

– హుండీ చోరీపై అనుమానాలెన్నో..

– ఈవో, కొందరు పాలకుల ప్రమేయంపై ఆరోపణలు

4 లో










# శక్తి బృందాల విస్తృత అవగాహన



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు , శక్తీ బృందాల సిబ్బంది బుధవారం పలు పాఠశాలలు , కళాశాలల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలలు కళాశాలల పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్టు కూడా తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా సహాయం పొందవచ్చని సూచించారు.

# పెనుకొండలో రేపు జాబ్ మేళా..

## యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి..



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి: మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూలై 25 వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9-00 గంటలకు పెనుకొండ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు 12 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో 12 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలెక్ట్రానిక్, టెక్ మహీంద్రా, అమెజాన్ లాంటి 12 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /. ఫార్మసీ, నర్సింగ్ / డిగ్రీ , బి.టెక్, పి.జి, చదివిన యువతి యువకులు,18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 12 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

## - రోడ్డు ప్రమాదంలో విద్యార్థి జీవితాన్ని బలిగొన్న అతివేగంతో



### నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని శాసనకోట గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఊటుకూరు గ్రామానికి చెందిన అఖిల్ లోకేష్ మోతుకుపల్లి శ్రీనివాస ఐటిఐ ఎలక్ట్రీషియన్ మొదటి సంవత్సరం కళాశాలలో చేరారు. బుధవారం టీవీఎస్(ఎక్సెల్)లో ఇంటికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ ఢీకొనడంతో అఖిల్ తల పగిలి మెదుడు బయటకు రావడంతో అక్కడికక్కడే మరణించాడు. మరో వ్యక్తిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించి ట్రాక్టర్ ఇంజన్ స్టేషన్కు తరలించామని తెలిపారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరించండి




అమరాపురం మేజర్ న్యూస్ : అనాధ పిల్లలను, పేద ప్రజలను కాపాడండి అంటూ కేంద్ర ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని వర్గాల పేదలకు విస్తృతంగా, పారదర్శకంగా సేవలందిస్తున్న ఆర్డిటి సంస్థ సేవలు యధావిధిగా కొనసాగించాలని బుధవారం విద్యార్థుల తో ఈ ఒక్కరోజే అమరాపురం మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కి పంపడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్యం, విద్య, వ్యవసాయం, గృహాల తో పాటు అనేక అభివృద్ధి పనులు అందిస్తున్న ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ అకౌంటును వెంటనే కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని కొరడమైనది, ఈ కార్యక్రమం బహుజన చైతన్య వేదిక రాయలసీమ రీజినల్ ప్రధాన కార్యదర్శి నారాయణప్ప, ఆర్డిటి అభిమాను సంఘం మరియు బహుజన చైతన్య వేదిక తాలూకా ఉపాధ్యక్షుడు టి. శంకర్, సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర, బహుజన, చైతన్య వేదిక మండల అధ్యక్షుడు సురేష్,బహుజన చైతన్య వేదిక మండల ఉపాధ్యక్షుడు రాజేష్, మెంబర్ సిద్దేశ్, హాలుకురు కరియప్ప లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి..

**మొదటి పేజీ తరువాయి**

కనీస జాగ్రత్తలు చేపట్టాలని, ప్రయాణికుల పట్ల మర్యాదపూ ర్వకంగా ప్రవర్తించాలన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు దేశ విదేశాల నుంచి ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల పట్ల అమర్యాదకంగా ప్రవర్తించరాదన్నారు. బాస్ లేని ఉద్యోగం ఆటో డ్రైవర్లదని, మీకు మీరే బాస్ లు అని అన్నారు. అంతకు ముందు జిల్లా ఎస్పీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగంతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుమునుపు జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆరోగ్యం పై దృష్టి సారించాలని, మద్యం- గుట్కా లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

గుట్కా ఎక్కువగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని, పాన్ గుట్కాల వల్ల దంత సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తోపాటు కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, పుట్టపర్తి అర్బన్, రూరల్, నల్లమడ సిఐలు సునీత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, కళాశాలల్లో శక్తి యాప్‌పై అవగాహన కల్పించాలి..



శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి: మేజర్ న్యూస్: : శ్రీ సత్యసాయి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కలిపించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఒక మంచి స్థానంలో నిలిపే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రత్న సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోజిల్లాలో ప్రజలకు ,మహిళల భద్రత, శక్తి యాప్ పట్లఅవగాహన కల్పిస్తున్న 8 శక్తి టీమ్స్ పనితీరును ఎస్పీ సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మహిళల, చిన్నారుల భద్రత, గుడ్ టచ్- బ్యాడ్ టచ్ , సైబర్ నేరాలు, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు.యూనివర్సిటీ కళాశాలలో ర్యాగింగ్, గంజాయి పై తెలియజేస్తూ వాటిపై షార్ట్ ఫిలిం ద్వారా వారికి తెలియజేయాలన్నారు.శక్తి బృందాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతోపాటు సెల్ఫోన్ ,డ్రోన్ లను ఎలా వాడాలో తెలుసుకోవాలన్నారు. విధి నిర్వహణలో వున్న వారు శక్తి టీమ్స్ తమకు నిర్దేశించిన ప్రాంతాల్లో గస్తీ తిరగాలని, పాఠశాలలు, కళాశాలలను, సందర్శించి విద్యార్థులకు శక్తి యాప్, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించాలన్నారు. మహిళల రక్షణకు, భద్రతకు శక్తి యాప్ ను ఏవిధంగా వినియోగించాలో వివరించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ క్లబ్స్ శక్తి వారియర్స్ బృందాలను నియమించాలని, సంబంధిత అధికారులు శక్తి బృందాల పనితీరును పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం విధి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన ఇబ్బందులను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

# హరిహర వీరమల్లు విజయం సాధించాలని ప్రత్యేక పూజలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఘనవిజయం సాధించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో బుధవారం జనసైనికులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా ప్రజలకు పవన్ కళ్యాణ్ గొప్ప మెసేజ్ ఇవ్వనున్నారు ఈ సినిమా సక్సెస్ లో జనసేన శ్రేణులు మెగా ఫ్యాన్స్ భాగస్వాములు కావాలని కోరారు పవన్ రాజకీయాల్లోకి వచ్చి సినిమాలు తగ్గించుకున్నప్పటికీ ఆయన క్రేజీ ఏమాత్రం తగ్గలేదని చెప్పారు ఈ సినిమా విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు అనంతరం ద్విచక్ర వాహనాలు ర్యాలీ నిర్వహించి సందీప్ ది మేటర్ ముందు బాణసంచాలు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త అయిన పత్తి చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్ పుట్టపర్తి మండల అధ్యక్షుడు పెద్దన్న , ఐటీ వింగ్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ , కొత్తచెరువు మండల పరిధిలోని జన సేన పార్టీ నాయకులు గాజుల నాగేంద్ర గూడ సోము , జనార్ధన్, హనుమంత్ నాయక్, సూరి, మండల కమిటీ నాయకులు బుక్కపట్నం యువత అనిల్, సాయీ , మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సిఐ కౌన్సెలింగ్



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు బుధవారం హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ మండలంలోని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు రికార్డులు తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అంతేకాకుండా యూనిఫామ్ ధరించాలని సిఐ ఆదేశించారు. అలాగే పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తరలించరాదని, లౌడ్ స్పీకర్లతో వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే ఆటోలు సీజ్ చేయడంతో పాటు కేసులు సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీబీపై అవగాహన



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా లోని హిందూపూర్ అర్బన్ టిబి యూనిట్ పరిధిలోని మొతుకపల్లి సచివాలయం లో టిబి వ్యాధి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వార్డ్ కౌన్సెలర్ ఆధ్వర్యంలో జరిగింది. అందరికి టిబి లక్షణాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం,ఛాతిలో నొప్పి, గళ్ళ లో రక్తం పడడం, రాత్రి పూట చెమటలతో కూడిన జ్వరం రావడం, గురించి వివరించి పై లక్షణాలు ఉన్నవారి నుండి గళ్ళ పరీక్ష నిమిత్తం వారి నుండి గళ్ళ సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిబి సూపర్ వైజర్ గౌస్ పీర్, టిబి హెచ్ వి పవిత్ర , ఏఎన్ఎం, ఆశా లు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల్లో ఖాళీ సీట్లకు ముగిసిన ప్రవేశపరీక్ష

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలలో 6,7,8,9 వ తరగతులలో 18 ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష బుధవారం ముగిసిందని జిల్లా కన్వీనర్ అష్రాఫ్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. మొత్తం 367 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 332 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 35 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష అనంతపురం జిల్లాలోని అన్ని బీసీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలను అనంతపురం జిల్లా లోని ఐదు బిసి గురుకుల పాఠశాలలలో రేపు సాయంత్రం నుంచి నోటీస్ బోర్డులలో ప్రదర్శింపబడునని, ఈ సీట్లను బ్యాక్ లాగ్ ఎంట్రెన్స్ పరీక్ష లో వచ్చిన మార్కుల ఆధారంగా ఈనెల 29న 1:2 నిష్పత్తిలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి అడ్మిషన్లను భర్తీ చేస్తామని కన్వీనర్ జి. అస్రత్ వలి తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ కార్యాలయ సిబ్బందికి మరియు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారులలో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడానికి సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న 5 హక్కును చట్టబద్ధం చేయడానికి కేంద్ర సమాచార కమిషనర్ రాష్ట్ర సమాచార కమిషన్ ని నెలకొల్పారని పేర్కొన్నారు. పౌరుడు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ సమాచారాన్ని అందించిన యెడల రాష్ట్ర సమాచార కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులమవుతామని తెలిపారు. అనంతరం ఉద్యాన అధికారులతో కలిసి వ్యవసాయ శాఖలో మరియు ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కృష్ణ తేజ, గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఐసిఎఫ్ ఆధ్వర్యంలో 30 కుట్టుమిషన్ల పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామం నందు మహిళలకు గ్రామ స్వరాజ్ సంస్థ మరియు ఇన్ఫిన్స్ ఫౌండేషన్ ల సహకా రంతో మహిళలకు ఉచిత టైలరిం గ్ శిక్షణ ఇస్తూ వారికి 50 శాతం



సబ్సిడీతో 30 కుట్టుమిషన్ ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక, గ్రామ పెద్దలు వెంకట నాయుడు, రాధ కృష్ణ, జయరాములు, ఐసీఫ్ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రతి గ్రామంలోనూ కుట్టుమిషన్లూ పంపిణీ చేస్తున్న ఇన్ఫిన్స్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కిషోర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మా మండల పరిధిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇన్ఫిన్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో మరెన్నో చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ చైర్మన్ విజయ్ కిషోర్, వన్నూరు స్వామి, మహబూబ్ బాషా, దాసరి కిరణ్, జిల్లా సమన్వయకర్త సరస్వతి, స్రవంతి, చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన

**- ఏవో జగదీష్**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2005 పై కనేకల్ మండలంలో ఉడేగోళం బ్రహ్మసముద్రం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్



బాబు బుధవారం అవగాహన కల్పించారు. రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారుల్లో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడానికి సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జగదీష్ బాబు, యంపీ ఈఓ గంగ భవాని, జ్యోతి,ఆయా గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్రశాల జగదీష్ గుప్తాకు ఘన సన్మానం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రోటరీ నూతన కార్యవర్గం అధ్యక్షులు సుధీర్ కార్వా, కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో సత్రశాల జగదీష్ గుప్తా గౌరవార్థంగా గ్రాండ్ ఫెలిసిటేషన్ కార్యక్రమం జరిగింది. మంగళవారం సత్రశాల జగదీష్ గుప్తా




పుట్టినరోజును పురస్కరించుకొని, గ్రామీణ వ్యాపార అభివృద్ధిలో ఆయన అందుకున్న ఎఫ్ఏపిసిసిఐ ఎక్సలెన్సీ అవార్డ్ %-% 2025 ను గుర్తిస్తూ ఒక ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. జగదీష్ గుప్తాని వారి విశేష కృషికి ఘనంగా సన్మానించారు. ఆయన రోటరీ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ప్రతిష్ఠ కోసం రూ.1లక్ష విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులతో కలిసి గడిపిన ఆటలు, వినోదభరిత కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జగదీష్ గుప్తా విజయం పట్ల గౌరవాన్ని, స్నేహబంధాన్ని, మరియు సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే ఒక ఉల్లాసభరిత వేడుకగా నిలిచింది. విద్యా మరియు సాంస్కృతిక విలువల పట్ల ఆయన నిబద్ధతకు ఆయన చేసిన విరాళం ప్రతీకగా నిలిచింది. వాసవి కేబుల్స్, శ్రీ సత్రసాల సురేష్ గుప్త, రాయల్ ట్రేడర్స్, వి.ఎల్, గుప్తా, బొగ్గవరపు మంజుల వాణి గార్ల ఉపన్యాసాలు, ఏవి ప్రెజెంటేషన్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు ఇన్నర్ వీల్ మెంబర్స్ పుర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాలో 60వేల హెక్టార్లలో ఖరీఫ్ విత్తన సాగు

**-జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మొదట్లో ఖరీఫ్ సాగుకు వర్షాలు అనుకూలించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా 60వేల హెక్టార్లలో మాత్ర మే విత్తనం సాగయినట్లు జిల్లా వ్యవ సాయ అధికారిని ఉమామ హేశ్వరమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూర్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఉమామహేశ్వరమ్మ హాజరయ్యారు. ఇందులో భాగంగా రైతులను సమావేశపరిచి ఈ పంట నమోదు పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మూలగిరిపల్లి గ్రామంలో జాతీయ నూనె గింజల విత్తనోత్పత్తి పథకం కింద రైతులు సాగుచేసిన వేరుశనగ పంట పొలాలను పరిశీలించి, వారికి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సాగు సాధారణ విస్తీర్ణం 3 లక్షల హెక్టార్లు కాగా, వర్షాలు అనుకూలించకపోవడంతో ఇప్పటివరకు జిల్లాలో 60వేల హెక్టార్లు మాత్రమే సాగైనట్లు తెలిపారు. 40 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. ప్రస్తుతం వర్షాలు అనుకూలించడంతో చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూర్ తో పాటు పలు గ్రామాల్లో విత్తనం సాగు చేస్తున్నట్లు వివరించారు. భీమా గడువు ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుమునుపు ఉదయం వజ్రకరూరు మండలంలోని పి. సి ప్యాపిలి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిని హాజరయ్యారు. పప్పు దినుసుల సాగు గ్రామం కింద పిసి ప్యాపిలిని ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎంపిక చేసిన కొర్ర, కంది పిఆర్ జి 176 రకం విత్తనాన్ని రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు గుర్తు చేశారు. పంటల ఉత్పత్తులను తిరిగి వారే కొనుగోలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు, ఏఈవో వెంకటనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాధిక, హేమ, శ్యామల రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యం

**ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ 4 అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని రాయంపల్లి గ్రామంలో బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పి 4 ఆశయాన్ని గ్రామ సభకు వివరించారు. పేదల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకే ప్రభుత్వం పీ 4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రామంలో పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తేవాలన్నదే పీ4 లక్ష్యమని గుర్తు చేశారు. ఎంపిక చేసిన బంగారు కుటుంబాలకు సాయం చేసేందుకు ఉన్నత స్థితిలో ఉన్న కొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదింటి పిల్లలను చదివించడం, పేదలకు ఆర్థిక తో పాటు అందించి వారికి జీవనోపాధి కల్పించడం, అనారోగ్య సమస్యలతో చితికిపోయిన కుటుంబాలను సాయం అందించి ఆదుకోవడానికి మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వశికేలరి మహేష్, వీఆర్వో భాస్కర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కృష్ణా జలాలకు జలహారతి

**-గంగమ్మకు చీర, సారె సమర్పణ**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనుకున్నది సాధించారని, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లోనే పూర్తిచేసి చూపించారని, కాలువలో ఇప్పటినుంచి 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేందుకు మార్గం సుగమమైందని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ కన్వీనర్ ఎం రామాంజనేయులు, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విడుదలై హంద్రీనీవా ద్వారా ఉరవకొండ మండలం చిన్న ముష్టూర్ వద్దకు చేరిన కృష్ణా జలాలకు తెదేపా నాయకులు బుధవారం గంగపూజ నిర్వహించారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు జరిపి, కృష్ణా జలాలకు పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాలువ వెడల్పు పనులు పూర్తి కావడంతో 1450 నుంచి 3,400 క్యూసెక్కులకు నేటి ప్రవాహం పెరుగుతుందన్నారు. తాజాగా ఈరోజు వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ నుంచి మూడు మోటార్ల ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువకు 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఇక్కడి నుంచి నియోజకవర్గంలో జీడిపల్లి జలాశయానికి కృష్ణా జలాలు చేరుకోనున్నట్లు చెప్పారు. వంద రోజుల్లో కాలువ సామర్థ్యం పనులను చేయడం సాధ్యం కాదన్నారని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పట్టు పట్టి పనులు పూర్తిచేసి రికార్డ్ సృష్టించినట్లు నాయకులు తెలిపారు. అధికారులను, కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని వేగవంతంగా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడం కేశవ్ పట్టుదల, కృషికి నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, నాయకులు కండక్టర్ తిమ్మప్ప, చంద్ర బోస్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, వరప్రసాద్, చాబాల ఎర్రి స్వామి, శంకర సుదర్శన్, బి గోపాల్, నరేష్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చలపతి, బెస్త నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగ విద్యార్థులకు అభినందనల వెల్లువ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో స్థానిక ఎంజీఎం పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత కేంద్రంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగ చిన్నారులకు సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్, సహిత విద్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా వారికి అవసరమైన వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, దృష్టి లోపంనకు , ఆర్థోకి సంబధించిన తదితర పరికరాలను అందిస్తుంది. తల్లి దండ్రులు పిల్లలలో మనోధైర్యం నింపే విధంగా వారిని తయారుచేయాలని తెలియజేశారు. అనంతరం దివ్యాంగుల చిన్నారులను శాలువాలతో సన్మానించి మెమెంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిసి దేవరాజు, ఐ.ఈ.డి. ఆనంద్ బాబు, ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఎంజిఎం హెచ్.ఎమ్. రంగనాయకులు, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ హెచ్.ఎం. సూర్యనారాయణ, కిష్టప్ప, ఉపాధ్యాయులు లలిత, నందిని, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ ఛీ ఛీ!

### ( ముందే చెప్పిన మేజర్ న్యూస్)
### - గూగూడు కుల్లాయిస్వామి ఆదాయం స్వాహా
### - హుండీ చోరీపై అనుమానాలెన్నో..
### - ఈవో, కొందరు పాలకుల ప్రమేయంపై ఆరోపణలు


సూర్య
కుల్లాయిస్వామి క్షమించు!!

శింగనమల వీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఇచ్చిన దానధర్మాలపై కన్నేశారని, స్వాహా చేస్తున్నారని నేటి దినపత్రిక సూర్య జూలై 17న జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసేలా కుల్లాయి స్వామి క్షమించు అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము. అక్రమాల అడ్డుకు కనిపించని సీసీ కెమెరాలు, అటుకెక్కుతున్న అధికారుల పర్యవేక్షణ, ఆదాయం ఉన్న అభివృద్ధి శూన్యం, పక్కదారి పడుతున్న భక్తుల కానుకలు అంటూ స్పష్టంగా తెలియజేశాము. ఇదే విషయాన్ని అక్షరాల రూపంలో కథనంగా మార్చి పత్రికలో పొందపరిచాము. అయితే కొందరు అధికారులు, పాలకుల కమిట్మెంట్ మాత్రం మేమింతే మాకు కావాల్సింది డబ్బు అంతే. దైవం భక్తులు వారి వారి నమ్మకాలే, వారి నమ్మకాన్ని తాము అమ్ముకుంటున్నామని చెప్పకనే చెబుతున్నారు అక్కడి ఆలయ ఇంచార్జ్. దేశంలోని ఎంతో పవిత్రమైన గూగూడు కుల్లాయి స్వామి గురించి తెలియని వారు లేరు. ప్రతి ఏటా వచ్చే ఆదాయం కూడా భారీగానే ఉంటుంది. ఎంత ఆదాయం వచ్చినా కనీసం ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోగా, కొందరు స్వామి వారి ఆదాయానికే కన్నం పెడుతున్నా కట్టడి చేయాల్సిన వారు చూస్తూ ఉండడంపైనే తారాస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పసుపు రంగు హుండీ మాయం మేజర్ న్యూస్ చెప్పినట్టుగానే ముందే ఊహించినట్టుగానే గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఒక పసుపు రంగు హుండి మాయమైందని ఆ ప్రాంత గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. అయితే ఈవో మాత్రం ఎలాంటి హుండీ మాయం కాలేదని చెబుతున్నప్పటికీ ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ మాత్రం బయట పెట్టకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సంబంధిత అధికారి తప్పు చేయకపోతే మీడియా అడిగిన ప్రశ్నలకు డొంక తిరుగుడు సమాధానం చెప్పడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ఎవరి దగ్గర లేని వీడియోలు, ఫోటోస్ నార్పల వాట్సప్ ఫ్లాష్ గ్రూప్ ద్వారా హుండీ చోరీ విషయాలు వెలుగులోకి రావడం విశేషం. హుండీని ఓ ట్రాక్టర్ తీసుకెళ్లిందని, ఇందులో దేవాదాయ అధికారులు, కొందరు పాలకుల ప్రమేయం ఉందని, వారు వివరాలు కూడా బహిర్గతం అవుతున్నాయని సమాచారం.



# మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు చేపట్టాలి..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి: మేజర్ న్యూస్:-** మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా నిరోధంపై జిల్లా ఎస్పీ రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లు ను లక్ష్యంగా చేసుకొని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, మాదకద్రవ్యాల విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఈగల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. గంజాయి నేరస్తులపై యాక్ట్ 1988 క్రింద డిటెన్షన్ చేయబడుతుందన్నారు. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేసి జప్తు చేయాలన్నారు. జిల్లాలో ఈగల్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్, కాలేజీ, హాస్టల్స్ మరియు దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో బోర్డులు- మత్తు పదార్థాలను నివారించే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ధర్మవరం ఆర్డిఓ మహేష్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పోలీస్ అధికారులు, జిల్లా ఈగల్ సెల్ ఆర్ఎస్ఐ శ్రీహరి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన దళిత, గిరిజన బాలికల కుటుంబాలను ఆదుకోవాలి

### - మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన వైసీపీ నేతలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజను నగరంలోని సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల సామూహిక అత్యాచారానికి గురైన దళిత బాలిక, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దళితులు, గిరిజన మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు అధికమయ్యాయని తెలిపారు. నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత కిరాతకంగా హత్య చేశారని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో 9వ తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వారు సామూహిక లైంగిక దాడి చేశారని, ఇటీవల సదరు బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. ఈ ఘటనలను గతంలోనే జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని కోరారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని కోరారు. స్పందించిన రాయపాటి శైలజ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, ఎస్టీ సెల్ నగర కార్యదర్శి మణికంఠ, ఎస్సీ సెల్ నేత సంఘమేష్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజలి, పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి హాజర, మహిళా నాయకురాలు తలారి ఉష, రాధా యాదవ్, భారతి, లీలా తదితరులు పాల్గొన్నారు.

# ఓం.. భీం.. ఫట్ స్వాహా...

## ఎందులో బ్రాండ్!?

మొదటి పేజీ తరువాయి

### టచ్ చేస్తే అంతటా మోసాలు బురిడి వేషాలే!

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలుచోట్ల ఈ పగటి వేషగాడు ( "మేజర్ న్యూస్" పెట్టిన ముద్దు పేరు) దుస్తుల వ్యాపారం ముసుగులో కొన్ని అడ్డమైన పనులు చేస్తున్నాడని తెలిసింది. ఇదే కాక రియల్ ఎస్టేట్ వ్యాపారం, రాత్రిపూట క్షుద్ర పూజలు కూడా వెలగబెడుతున్నాడని సమాచారం. మొదట దుస్తుల వ్యాపారం విషయానికి వస్తే పైకి బాగానే ఉన్నా ధరిస్తే పట్టుమని పది రోజులు కూడా ఆ దుస్తులు నాణ్యతగా ఉండవట, ఒక్క ఉతుకుకే పాతబడి చినిగిపోతాయని కొందరు బాధితుల ఆరోపణ. అయితే మనోడు వాటిని సైతం కొన్ని సోషల్ మీడియా యూట్యూబ్ ఛానల్స్ లో ప్రచారం చేసుకుంటూ జోరుగా అమ్మకాలు మొదలు పెట్టాడని తెలిసింది. ఇక రియల్ భూ వ్యాపారం విషయానికి వస్తే ఇద్దరి మధ్య తకరారు ఉండే భూములు ఒకరికి తెలియకుండా మరొకరితో కమిట్మెంట్ అయ్యి ఇంకొకరికి అమ్మకాలు జరపడం, డబల్ రిజిస్ట్రేషన్ భూములు, స్థానికంగా లేని వారివి దొంగ పత్రాలతో రిజిస్ట్రేషన్ ఇలా ఒక్కటేంటి చాలానే భూ మోసాలను ఓ పోలీసు ఉన్నతాధికారి సహకారంతో చేపడుతున్నాడని సమాచారం. ఇదే కాదు.. ఆ పోలీస్ అధికారి సహకారం ఉందని కూడా ఆయనే స్వతహాగా పలువురి వద్ద చెప్పుకుంటున్నట్లు తెలిసింది. అందుకు ఆజ్యం పోసేలా ఆ పోలీస్ అధికారి సతీమణితోనే పలుచోట్ల క్లాత్ బిజినెస్ ప్రారంభోత్సవం కూడా చేయించడం విశేషం. ఇక్కడి మరో విశేషం ఏమిటంటే కొందరు పోలీసు అధికారుల బినామి ఆస్తులను ఈయనే కంటికి రెప్పలా ఆయన పేరుతో పాటు పలువురు బినామీ పేర్లతో కాపాడుతున్నాడని తెలిసింది.

### ఆ నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే తానేనంటూ సొంత యూట్యూబ్ ఛానల్‌లో ప్రచారాలు

నాసి రకం దుస్తులు, భూ మోసాలు, క్షుద్ర పూజలతో అడ్డదిడ్డంగా సంపాదించిన ఆ అక్రమ ఆస్తులతో ఏ రాజకీయ పార్టీనైనా కొనేసి ఆ నియోజకవర్గ టికెట్ సంపాదించి ఎమ్మెల్యే కావాలనే ఆశలో ఆయన నిమగ్నమయ్యాడని తెలిసింది. డబ్బుంటే చాలు దబ్బిస్తే చాలు ఏ పార్టీ అయినా తనకు టికెట్ ఇవ్వడం ఖాయమని, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేలను ఉదాహరణగా చెబుతూ ఆ నియోజకవర్గానికి తానే కాబోయే ఎమ్మెల్యే అన్నట్టుగా సొంత యూట్యూబ్ ఛానల్ లో ప్రచారాలు కూడా చేసుకుంటూ ఉండడం ఓమ్ భీమ్ ఫట్ స్వాహా ఈ బ్రాండ్ ప్రత్యేకత అని తెలిసింది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా "మేజర్ న్యూస్" కు అందుతున్న సమాచారం మేరకు ఇతను ఎందులో బ్రాండ్? ఈయన వెనకున్న ఆ పోలీస్ అధికారులు ఎవరు ? ఈయన అడ్డంగా సంపాదించిన ఆస్తులు ఎంత? ఈయన చేత బాధించబడిన బాధితులు ఎవరు? అన్నది స్పష్టంగా అందరికీ తెలిసేలా మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తాము

## ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న పలు విభాగాలను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి బాధిత రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మెటర్నటీ వార్డ్, సఖి వన్ స్టాప్ కేంద్రాలను తనిఖీ చేసి వారి పనితీరు గురించి వైద్య అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రజల ఆరోగ్యం సంక్షేమమేప్రధానంగా డాక్టర్లు ఇతర వైద్య ఉద్యోగ, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో లైంగిక వేధింపుల నివారణ కమిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కుఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మరాకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఏవో మల్లికార్జున రెడ్డి, పలువురు వైద్యులు, జిల్లా సి డబ్ల్యూ సి చైర్మన్ మేడా రామలక్ష్మి, డాక్టర్ శంషాద్ బేగం, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టుకున్న పోలీసులు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలకేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా సాధ్యమైనంత వరకు ఎవరికి తెలియకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అక్రమంగా మట్టి తీసుకెళ్లడం నేరమని తెలిసినా కూడా కొంతమంది హద్దులు మీరీచెరువునీ నాశనం చేస్తూ ఆదాయాన్ని పంచుకుంటున్నారు. ఎస్సై రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు శ్రీ రంగరాజు పల్లి రోడ్డు మీద కర్ణాటక టిప్పర్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న సమాచారం మెరుకు టిప్పర్ను పోలీస్ స్టేషన్ తరలించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లకు తెలియజేశామని తెలిపారు.

## జనసేన నాయకులు బైక్ ర్యాలీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం అఖండ విజయం సాధించా లని కోరుతూ బుధవారం కదిరి పట్టణంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి ప్రధాన కూడళ్ల గుండా కొనసాగింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను చేతబూని.. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి వైకాపా నాయకులకు కనపడదా?



అమరాపురం మేజర్ న్యూస్ జులై 23: మడకశిర నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో కోట్లాదిరూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుంటే ఏమీ జరగనట్టు వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప 50 రూపాయల పని కూడా జరగలేదని అబద్ధపు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కో కన్వీనర్ చెన్నప్ప ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ,గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, త్రాగునీటికి సంబంధించి 500 కు పైగాబోర్లు వేయడం జరిగిందని, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు చేసినట్లు అవి కనపడవా? అని వైకాపా నాయకులను నిలదీశారు. అబద్ధపు మాటలు మాట్లాడడం వైసిపి నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి తప్పుడు మాటలు ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. అబద్ధపు మాట్లాడడం వికాసం నాయకులకు సరికాదని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ద్విచక్ర వాహనాల వేలం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డిఎస్పి , రాయదుర్గం గ్రామీణ సీఐ ఉత్తర్వులు మేరకు రాయదుర్గంలోనే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో హీరేహాళ్ కు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరములో పట్టుబడిన వాహనాలను బుధవారం ఎక్సైజ్ సూపర్డెంట్, జిల్లా ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. డి. హీరేహాళ్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించి 12 ద్విచక్ర వాహనాలకు గాను రూ. 122,956 రూపాయలుగా విక్రయించి, ప్రభుత్వ ఖజానాకు డిపాజిట్ ( రుసుము) చెల్లించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మురడి అంజన్నకు భక్తులు రాక

### – 26న తొలి శ్రావణమాస శనివారంకు ఏర్పాట్లను చేసిన ఆలయ అధికారులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : శ్రావణ మాస ప్రారంభ సందర్భంగా మురడి అంజన్నకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు పూర్తి చేశారు.. వివరాల్లోకి వెళితే అంతపురం జిల్లా దండిన హీరేహాళ్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఈనెల 26న మొదటి శ్రావణ మాస శనివారం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఒకే కాలంలో ప్రతిష్టించబడిన మురడి ఆంజనేయస్వామి , నెమకల్లు, కసాపురం, మూడు పుణ్యక్షేత్రాలకు సంబంధించి ఒకేరోజు దర్శనం చేసుకుంటే కోరిన కోర్కెలు భక్తులకు కొంగుబంగారంగా పిలవబడుతున్నారూ. ఈ క్రమంలోనే శ్రావణమాసం అత్యధిక రద్దీ ఉండే మూడు ప్రసిద్ధి పుణ్యక్షేత్రాల దర్శించుకుంటే భక్తులకు మంచి జరుగుతుందని విశ్వాసం. భక్తులకు కొంగుబంగారంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పవన సుతుడి మూడు క్షేత్రాలు కసాపురం, నెమకల్లు, మురడి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన క్రీశ. 15 శతాబ్దంలో వ్యాసరాయ అనే మహర్షి చేత పుణ్యక్షేత్రాలు ఒకే తిథిలో, ఒకే కాలంలో,ఒకే నక్షత్రంలో ప్రతిష్టించబడడంతో ఈ మూడు పుణ్యక్షేత్రాలు ఒకేరోజు దర్శించుకుంటే సకల పాపాలు తొలగుతాయని భక్తుల అపారమైన నమ్మకం.. ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేశారు.. హీరేహాళ్ మండలంలోని మురడి ఆంజనేయస్వామి





పుణ్యక్షేత్రానికి ఆంధ్ర,కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల భక్తులు ఈ శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోనున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈవో కె.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శనివారం, మంగళవారం ప్రత్యేకంగా స్వామిని అలంకరించి వెండి కావాచ అలంకరణతో, మహా పుష్పాలంకరణ, మహా నివేదన, ఆకు పూజ, కుంకుమర్చనా, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహిస్తారని ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ తెలిపారు.

## ప్రొబేషనరీ ఎస్సైలతో జిల్లా ఎస్పీ సమావేశం..

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాకు కొత్తగా 17 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు కేటాయింపు... వీరిలో నలుగురు మహిళలు కాగా మిగితా వారు పురుషులు జిల్లాలో ఐదు నెలలు పాటు విధులు నిర్వర్తించనున్న ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచనలు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో బుధవారం నూతన ఎస్సైలతో సమావేశం నిర్వహించి ఎస్పీ దిశానిర్ధేశం చేశారు. పోలీసు విధుల్లో అత్యంత కీలకమైనదైన శాంతి భద్రతలను కాపాడడం, నేరాలను అరికట్టడం, నేరస్థులను పట్టుకోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ...ప్రజలతో మర్యాదగా, గౌరవంగా మెలగడం, ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కరించడానికి కృషి చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం, పారదర్శకంగా విధులు చేపట్టి ఎటువంటి పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం జరిగేలా చూడాలి. గ్రామాలు, పట్టణాలలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను



తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలి. నేరాలను అరికట్టడానికి, ప్రజల భద్రతను కాపాడడానికి అవసరమైన సమాచారాన్ని సేకరించడం... నేరస్తులు, అనుమానితులపై నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి. ఇతర పోలీసు అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం... వారి సహాయాన్ని తీసుకోవడం, అవసరమైన సూచనలు చేయడం వంటవి చేయాలి. సామాజిక బాధ్యతగా సమస్యలపై అవగాహన కలిగి ఉండడం, వాటి పరిష్కారానికి కృషి చేయాలని... పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ సూచించారు.

## వైకాపా అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం

### – పార్టీ బలోపేతమే లక్ష్యం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శి , అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. అనుబంధ విభాగాల ప్రాధాన్యత, కమిటీల నిర్మాణం వంటి కీలక అంశాలపై పలు సూచనలు చేశారు. కమిటీల నిర్మాణమే బలమైన పార్టీకి పునాది %-% సజ్జల రామకృష్ణారెడ్డిఅనుబంధ విభాగాలన్నీ ప్రత్యేక దృష్టితో ముందుకెళ్లాలని, ఆర్గనైజేషన్ స్ట్రక్చర్పై సీరియస్గా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా జరగాలని, ఎక్కడా పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అనుబంధ విభాగాలు బలంగా ఉన్నప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామని, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో



అభ్యర్థుల విజయం కోసం కమిటీల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుండి 18 లక్షల మంది కార్యకర్తల బలగం సిద్ధమవుతుందన్నారు. కమిటీలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, క్రియాశీలకంగా పనిచేయగలవారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. "మరోసారి మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం మనందరి లక్ష్యంగా ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**అనుబంధ విభాగాల సమన్వయంతో పార్టీని బలోపేతం చేద్దాం ఆలూరు సాంబశివారెడ్డి**

అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేయాలని, పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. తాను అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లనున్నానని, పార్టీకి ప్రస్తుతం 30 అనుబంధ విభాగాలు ఉన్నాయని, ఇవన్నీ స్థానిక సమస్యలపై స్పందించాలన్నారు. ప్రజల తరఫున నిలబడే కార్యక్రమాలను రూపొందించుకోవాలని, అవి మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నెలకు ఒక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోపు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులను ఖరారు చేయాలని, ఆగస్టు నెలాఖరులోపు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్తు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం అవసరం" అని స్పష్టంగా తెలిపారు.

## థాంక్యూ సునీత మేడం..



**- రామగిరి మోడల్ స్కూల్ విద్యార్థులు**
**-లక్ష 50 వేల రూపాయలతో స్టెయిన్లెస్ స్టీల్ ట్యాంక్ అండ్ మిషనరీ ఏర్పాటు...**
**కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల బృందం..**

**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల కోసం పరిటాల కుటుంబం ఎంతో కృషి చేస్తుంది అని మరొక్కసారి రుజువయింది. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం మోడల్ స్కూల్లో లక్ష యాభై వేల రూపాయలతో 1000 లీటర్ల సామర్థ్యం గల స్టెయిన్లెస్ స్టీల్ ట్యాంక్ అండ్ మిషనరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు మోడల్ స్కూల్ విద్యార్థులు థాంక్యూ సునీత మేడం అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సర్వేశ్వరి మాట్లాడుతూ మా పాఠశాలలో ఇదివరకే ఆర్ ఓ ప్లాంట్ ఉండేది కానీ అది చాలా సంవత్సరాల నుంచి పనిచేయడం లేదని ఇటీవల మెగా పేరెంట్స్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు విద్యార్థుల తల్లిదండ్రులు ,పాఠశాల విద్యార్థులు తమ సమస్యను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు వివరించగా ఒక వారం లోపల సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థుల దాహార్తి తీర్చడం కోసం మోడల్ స్కూల్లో స్టెయిన్లెస్ స్టీల్ ట్యాంక్ అండ్ మిషన్ అనేది ఏర్పాటు చేశారు అని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి..



**రామగిరి మేజర్ న్యూస్:** నాయి బ్రాహ్మణులు ఆర్థికం గా ఎదగాలని జిల్లా నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కే రామాంజనేయులు తెలియజేశారు. బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పేరూరు గ్రామ పంచాయతీ నాయి బ్రాహ్మణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ సంఘ అధ్యక్షులు కె. రామాంజనేయులు రావడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామం లో వున్న సెలూన్ షాపుల నిర్వహణ సమస్యలు, త్వరలో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం వంటి విషయాలు చర్చించి , నాయి బ్రాహ్మణులు ఐక్యత కు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో అధ్యక్షుడికి ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర పాలస ముద్రం సచివాలయం నందు ఘనంగా సన్మానిం చారు. ఇటీవల ప్రభుత్వం పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు గా ఆయనను నియమించిన సందర్భంగా మండలం ఎంపిడిఓ నరేంద్ర ఆధ్వర్యంలో సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఓ శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి మస్తాన్ సచివాలయం సిబ్బంది హుసేన్, అశ్వర్థ నారాయణ, మేనక ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్, కె జయచంద్ర రెడ్డి, మూర్తి, గంగాధర్, ఇర్షద్, అంజి (ఫీల్డ్ అసిస్టెంట్), మల్లి, కాటేపల్లి అంజి, అక్లానాయక్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండలంలోని గతంలో పనిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 2025 సాధారణ ఉపాధ్యాయ బదిలీలలో ఇతర మండలాలకు వెళ్ళిన వారికి పి ఆర్ టి యు చే న్నైకొ త్తపల్లి మండల శాఖ తరుపున సన్మాన కార్యక్రమం జరిగిన ది.ఇందులో పి ఆర్ టి యు చెన్నై కొత్తపల్లి మండల అధ్యక్షులు సి. సాయినాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బి.భూషణ, వి.రామిరెడ్డి, కె. రామాంజ నేయులు,కార్యవర్గ సభ్యులు, పి ఆర్ టి యుజిల్లా నాయకులు,ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ తనిఖీ చేసిన తహసిల్దార్

**- సమస్యలపై విద్యార్థుల ఫిర్యాదు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం తహసిల్దార్ పట్టణంలో ని గుట్టకిందపల్లి కి చెందిన బిసి బాలుర హాస్టలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులు తహసిల్దార్ సురేష్ బాబు ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. రాత్రిపూట ఫ్యాన్లు లేక దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యానికి పోయే పరిస్థితి ఏర్పడుతోందని విద్యార్థులు ఏకరు పెట్టారు. కనీసం టాయిలెట్లు పనిచేయక బహిర్భూమికి బయటకు వెళ్లే పరిస్థితి కూడా ఏర్పడుతోందనీ వారు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. కనీసం ఆరోగ్య సిబ్బంది కూడా ఇప్పటివరకు ఎవరైనా వచ్చి వైద్య పరీక్షలు కూడా నిర్వహించలేదని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ హాస్టల్లో వసతులు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## యువకవి రామకృష్ణారెడ్డికి 'మల్లెతీగ' ఆత్మీయ పురస్కారం



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం వాసి యువ కవి రామకృష్ణారెడ్డికి మల్లెతీగ ఆత్మీయ పురస్కారం లభించింది. విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనం నందు నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో ధర్మవరం యువకవి పి. రామకృష్ణారెడ్డికి మల్లెతీగ వారి ఆత్మీయ పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కారాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. తాను రచించిన "నీ పేరే రాస్తాను స్వాతంత్ర్యమా!" అనే కవితా గానానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందినట్లు యువకవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లెతీగ ఫౌండేషన్ మల్లె తీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ కి యువకవి రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పేకాట స్థావరాలపై దాడి..

**- ఆరుగురు అరెస్ట్..**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండల పరిధిలోని నాగలూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని రూరల్ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై దాడి చేసి 6 మంది పేకాట రాయలను అరెస్టు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రూ.36,600 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పేకాట, మట్కా జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరమవుతుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే మా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారమిచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుదామని తెలిపారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొత్తూరు జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్, సబ్ జూనియర్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో ధర్మవరం మండలం గొట్లూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెడ్మాస్టర్ జగన్నాథం, పిడి రమేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ లో సబ్ జూనియర్స్ విభాగం నందు సాయి జోష్నవి, జయవర్ధన్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఆగస్టు నెలలో ప్రకాశం జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొంటారని, జూనియర్స్ జట్టుకు వినయ్, కమలాక్షి ఎంపికైనట్లు తెలిపారు. వీరు సత్యసాయి జిల్లాలో జరిగే పోటీలలో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు వీరిని అభినందించారు.

# మీ సొంత మండలంలో రూ. 12 కోట్లతో రోడ్లు వేశాం

**-గత ఐదేళ్లలో మీ మండలంలో నువ్వు ఎన్నిరోడ్లు వేశావో చెప్పాలి**
**-ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్**
**-ఆత్మకూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన**

**రాప్తాడు మేజర్ న్యూస్:** మీ సొంత మండలంలోనే ఒక్క ఏడాదిలోనే రూ. 12కోట్ల రూపాయలతో వివిధ పథకాల కింద రోడ్లు వేశామని.. గత ఐదేళ్లలో నువ్వు ఎన్ని రోడ్లు వేశావో సమాధానం చెప్పాలని.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీత నిర్వహించిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ముందుగా భగత్ సింగ్ కాలనీ, జయరాం కాలనీలలో రూ. 50లక్షల 30వేలతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులతో కలిసి కందులు పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు రూ. 2కోట్ల రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు త్వరలోనే అందుతాయన్నారు. ఆత్మకూరు మండలంలో గతంలో ఎప్పుడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. సుమారు 12కోట్లతో వివిధ పథకాల కింద రోడ్లు నిర్మించామన్నారు. ఉపాధి హామీ కింద 19.02 కోట్లు విడుదల చేశారన్నారు. కొత్తగా 8కోట్లతో 2 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్టు చెప్పారు. 4.92 కోట్లతో 97 గోకులం షెడ్లు, 3.67 కోట్లు సబ్సిడీతో 486మందికి డ్రిప్పు, స్ప్రింకర్లు అందజేసినట్టు వివరించారు. గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సొంత మండలాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోయాడని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.పూలహారాలు, బొకేల స్థానంలో నాయకులు కార్యకర్తలు, అధికారులు అందజేసిన నోట్ పుస్తకాలను కస్తూరి బా పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు..

### రూ.15.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

ఆత్మకూరు మండలానికి పలువురికి రూ. 15.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని 6మందికి ఈ చెక్కులు అందజేయగా.. వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను విని వాటిని వారి ఇళ్ల వద్దనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని కప్పలబండలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె దృష్టికి గ్రామంలో పలు సమస్యలు ఎదురయ్యాయి. వాటి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో అడుగడుగునా స్వాగతం పలికి ఇంటింటికి ఆహ్వానించారు. ఏడాది లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రజలకు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులు , 2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలతో నింపడమే ప్రధాన ధ్యేయం అన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో రత్నమ్మ కు ఇద్దరు కుమారులైతే ఒక కుమారునికి అసలు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు పడలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి , సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి కి ఈ విషయాన్ని వెల్లడించి



వారికి న్యాయం చేయాలని సూచించారు. అంతేకాకుండా తన భర్త ఈశ్వరప్పకు గుండె సమస్య ఉందని ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స పొందలేకపోతున్నామని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా న్యాయం చేసే విధంగా చూస్తానని అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా తల్లికి వందనం పథకం ద్వారా అర్హులై ఉండి డబ్బులు అందని వారినీ గుర్తించి తక్షణమే ఆ నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెడబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , సర్పంచ్ పెద్దన్న ,ఎంపీటీసీ మధురిమ, గోపాల్, మారుతి నాయుడు, మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మయ్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, గుర్రం బాబు ,గద్దె మహేష్ ,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,విశ్వనాథ్ ,శివ శంకర, శ్రీనివాసులు, సుబ్బిరెడ్డి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి

### – ఎంపీడీవో రామా నాయక్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలసముద్రం గ్రామ సచివాలయంలో బుధవారం పి4 సర్వేపై గ్రామ సర్పంచ్ జయమ్మ అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రహదారులు, నీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య వంటి అంశాలు ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయడం, సామూహిక సమస్యల పరిష్కారం పేదరికం, నిరుద్యోగం, పర్యావరణ, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గుడిబండ మండలంలో పొలం పిలుస్తోంది



గుడిబండ మేజర్ న్యూస్:మండల పరిధిలోని జమ్మలబండ,కొంకల్లు రైతు సేవ కేంద్రాలలో బుధవారం రోజు వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాగి సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వేరుసెనగ మొక్కజొన్న,రాగి,సాగులో పాటించాల్సిన మెళకువల పై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమానికి వ్యవసాయ అధికారి వీర నరేష్,ఏ.ఈ.ఓ,లు, మంజుల, శారద, రైతు సేవ కేంద్రం అధికారులు హిమబిందు, కవిత, ప్రకాష్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కంచి సముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది



లేపాక్షి,మేజర్ న్యూస్ : లేపాక్షి మండలం కంచి సముద్రం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి. క్రిష్ణయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంట యందు చేయవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత, గ్రామ సర్పంచ్ ,ఏఈఓ అమరేష్ రెడ్డి, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, విహెచ్ఎ సుమియా భాను,అన్ని ఆర్ ఎస్ కె సిబ్బంది , నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భారత వ్యవసాయ పరిశోధన మండలి న్యూఢిల్లీ వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల మడకశిర లో ఎస్సీ,ఉప ప్రణాళిక క్రింద భారత వ్యవసాయ పరిశోధన మండలి న్యూఢిల్లీ వారి సౌజన్యంతో గ్రామీణ ఎస్సీ, యువతకు 23.07.2025. బుధవారం రోజున ఆముదము పంటలో అవలంబించవలసిన పద్ధతులపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డాక్టర్ సరోజినీ దేవి ప్రాజెక్ట్ సమన్వయకర్త డాక్టర్, శ్రీగిరి, వ్యవసాయ యాంత్రీకరణ, విభాగ అధిపతి డా.హరిబాబు బోధన సిబ్బంది. డా.మురళి కృష్ణ, డా.సుమతి,డా. మంజుల,,విజయ కుమార్,ప్రశాంతి, రఘువేంద్రతో పాటు ఆర్, అనంతపురం,గౌడనపల్లి, ఈచలెడ్డి,రేకులకుంట, తదితర గ్రామాల నుండి 36.మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా..డా.సరోజిని దేవి, మాట్లాడుతూ..వివిధ వ్యవసాయ కేంద్ర రాష్ట్ర పథకాల గురించి వివరించారు. అనంతరం డా.హరిబాబు రైతులకు హైబ్రిడ్ ఆముదం విత్తనాలు ఉచితంగా పంపిణి చేసారు.

## వడ్డెర సంఘం పుట్టపర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ వడ్డెర వడియ రాజుల సంక్షేమ సంఘం పుట్టపర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండలంలోని నల్లగుట్లపల్లికి చెందిన కుంచపు ఆంజనేయులు ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తనని గుర్తించి పుట్టపర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు అడ్వకేట్ వేముల బేబీ రాణి ,యువజన రాష్ట్ర కన్వీనర్ దేరంగుల ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంజునాథ లకు ధన్యవాదాలు తెలిపారు. తన సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేలా వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి : ఎస్సై



తనకల్లు, మేజర్ న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధ వారం మండల పరిధి లోని కొక్కంటి క్రాస్ లో ఆటో డ్రైవర్లను సమావేశ పరిచి రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలపై ఎస్ఐ గోపి అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రతి డ్రైవరు రూల్స్ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికలోడు, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. నిబంధ నలు అతిక్రమించిన ఆటో డ్రైవర్ల పై చెట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగ సుబ్బయ్య, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్‌తో ఆటోలు నడిపితే కఠిన చర్యలు



అగళి మేజర్ న్యూస్: మండలం లోని ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై వీరేష్ బుధవారం అవగాహన కల్పించారు. కూలీలను పరిమితికి మించి ఓవర్ లోడుతో ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డ్రైవర్లను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని, ఆర్సీ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్, యూనిఫారం వేసుకొని ఆటో నడపాలన్నారు.

## జెకెపల్లిలో మొహరం వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని జెకె పల్లి గ్రామంలో బుధవారం మొహరం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలలో భాగంగా పీర్లకు గ్రామస్తులతో పాటు గ్రామాల ప్రజలు చదివించారు. రాత్రి సమయంలో యువకులు గుండం తొక్కారు.మొహరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముజావర్లు తెలిపారు.



## చీకిరేవులపల్లిలో బంగారు కుటుంబాలపై గ్రామసభ



అమడగూరు , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకిరేవుల పల్లి గ్రామంలో బుధవారం బంగారు కుటుంబాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి బంగారు కుటుంబాలను గుర్తించింద న్నారు. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు గ్రామ సభ ద్వారా ఆ కుటుంబాలను గ్రామంలో చదివి వినిపించి వారికి దిశ దశ మార్గదర్శకాలు అధికారులు ఆ కుటుంబాలకు అవగాహన కల్పించారు. అనంతరం గుర్తించిన బంగారు కుటుంబాలు గ్రామాలకు మార్గదర్శకులు గా మెలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సన్మానం

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని హొన్నంపల్లి పంచాయతీలో సచివాలయము నందు విధులు నిర్వహిస్తూ ఆరుమంది బదిలీపై వెళుతున్న పలువురు సిబ్బందిని పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఆధ్వర్యంలో బుధవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు కార్యక్రమానికి హొన్నంపల్లి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు సచివాలయం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇక్కడే విధులు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు వచ్చినా హొన్నంపల్లి సిరెకోలం పంచాయతీ ప్రజలకు తెలియజేస్తూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలాంటి మచ్చ రానివ్వకుండా అన్ని రకాలుగా సేవలందించిన సచివాలయం సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎక్కడున్నా ప్రజలకు మీరు మరిన్ని సేవల అందించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు వీరి స్థానంలో కొత్తగా వచ్చిన సిబ్బందికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి

## - గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తాం

## - హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలతో, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చింది.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం వంటి వాటిపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న



ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే గురించి కూడా తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి.. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్ లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి3సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయి.. లేదా ప్రైవేటు స్థలాల్లో తీసుకునేందుకు ఎక్కడ వీలుందన్నది పరిశీలించాలన్నారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలోగా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ కుమారి , ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# అనంతలో హద్దులు మీరిన అక్రమ నిర్మాణాలు!

## - "మేజర్ న్యూస్" దృష్టికి తాజాగా మరో భవంతి

అనంతపురం, మేజర్ న్యూస్: అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోనీ ప్లానింగ్ విభాగం పూర్తిగా గాడి తప్పుతోంది. సచివాలయాలలోని ప్లానర్స్ ను కాసేపు పక్కన పెడితే నగరపాలకలోని ఆ ప్లానింగ్ విభాగంలో ఒకే ఒక అధికారి , అంతా తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు మొత్తానికే అనంతపురం నగర ప్లానింగ్ ను గాడి తప్పించేలా ఉంది. నగర పరిధిలో ఎక్కడ చూసినా కూడా నూటికి 80 శాతం భారీ షెడ్లు, అక్రమ నిర్మాణాలు కనీసం ఖాళీ జాగా పన్ను కూడా చెల్లించలేదు. దీనికి తోడు పూర్తిగా డివియేషన్, విచ్చలవిడిగా నిబంధనల విరుద్ధంగా అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా చేపడుతున్నారు. ఇప్పటివరకు నగరపాలక సంస్థ అనధికారిక కట్టడాలు దాదాపు 250 కి పైగా ఛార్జ్ షీట్స్ వేశామని చెబుతున్న వీటివల్ల ప్రభుత్వానికి కలిగిన ఆదాయం శూన్యమన్నది జగమెరిగిన సత్యం. ఈ ఆరోపణకు కనీసం ఏ ఒక్క అధికారి కానీ



పాలకుడు కానీ ఈ అనధికారిక అక్రమ కట్టడాల వల్ల ప్రభుత్వానికి ఇంత ఆదాయం వచ్చిందన్న విషయాలను కూడా చెప్పకపోవడంలోనే అందులోని ఆంతర్యం అవగతం అవుతోంది. నిత్యం ఏదో ఒక చోట అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారంటూ నేటి దినపత్రిక సూర్య కార్యాలయానికి పలువురు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. ఫిర్యాదులో భాగంగానే అనంతనగరంలోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియం ముందువైపు నిబంధనల విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా ఓ భవంతి నిర్మిస్తున్నారని సమాచారం. ఇప్పటికైనా ప్లానింగ్ అధికారులు ఇలాంటి నిబంధనల విరుద్ధంగా నిర్మితమవుతున్న భవంతులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యులుగా

# ఎంపికైన సభ్యులకు సన్మానం..

**పరిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోనీ బిజెపి కార్యాలయంలో నూతనంగా శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి నూతన కమిటీలో పరిగి నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నేతులపల్లి శ్రీనివాసులు సరస్వతి ఎంపికైన సందర్భంగా బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ రావు ఆద్వర్యంలో బుధవారం ఇద్దరికీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. ఈ అవకాశం కల్పించిన సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ పరిగి మండల కమిటీ ద్వారా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహ మూర్తి ఎంపీటీసీ చంద్ర శేఖర్ రెడ్డి, శివకుమార్,108 మూర్తి గురుప్రసాద్,శ్రీనివాసులు, మూర్తి, సురేందర్, యశోద సంపత్, నార్యాయణప్ప , గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 'నేటి దినపత్రిక సూర్య' ఎఫెక్ట్

## - బత్తలపల్లి ఏపీవో అదెప్ప అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు సీరియస్

## - జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసిన ఎంపీడీవో

## - ఏపీఓపై చర్యలతో కిందిస్థాయి సిబ్బందిలో ఆనందం

బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి ఏపీఓ ఆదెప్పను జిల్లా పిడి కార్యాలయానికి సరెండర్ చేసినట్లు ఎంపీడీవో నరసింహా నాయుడు పేర్కొన్నారు. ఫెవికాల్ వీరునిగా ఏపీఓ ఆదెప్ప గత ప్రభుత్వం నుంచి ఇక్కడే తీష్ట వేసి అవినీతి అక్రమాల్లో కూరుకు పోవడమే కాకుండా కిందిస్థాయి సిబ్బందిపై నిత్యం వేధింపుల పర్వానికి దిగుతూ తమ అధికార పెత్తనాన్నీ సాగిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ' నేటి దినపత్రిక సూర్య' లో ఏపీవో అవినీతి అక్రమాలపై ప్రత్యేక కథనాలు వెలువడిన సంగతి తెలిసింది. దీంతో ఉన్నతాధికారులు విచారించి సీరియస్ గా పరిగణించినట్లు తెలుస్తోంది. ఆదెప్ప అవినీతి అక్రమాల తో పాటు కిందిస్థాయి సిబ్బందిపై బెదిరింపులపర్వానికి దిగుతుండడాన్ని పూర్తిస్థాయిలో విచారించిన తర్వాత వేటు వేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఏపీవో ఆదెప్పను పిడి కార్యాలయానికి సరెండర్ చేయడంతో ఆయన బాధితులతో పాటు కిందిస్థాయి సిబ్బంది కూడా పీడ విరగడయిం దంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు



# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి..

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి:** మేజర్ న్యూస్:- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్, సాండ్ పొల్యూషన్ కంట్రోల్, హౌసింగ్, లిక్కర్ తదితర అంశాలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. లో వోల్టేజ్ సమస్యలపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు-సిబ్బంది తమ కేంద్ర స్థానంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పుట్టపర్తి టౌన్, పుట్టపర్తి రూరల్, కొత్తచెరువు ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిబంధనల మేరకు ఇసుకను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీనివాసులు, మైన్స్ శాఖ ఏడి ఓబుల్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట నారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం







**అధికారులు, నాయకులు సమన్వయంగా పనిచేసి మండల అభివృద్ధి చేసుకుందాం - ఎంపీపీ, నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారులు నాయకులు సమన్వయంగా పనిచేసే మండల అభివృద్ధి చేసుకుందామని, మండల అభివృద్ధికి మంత్రి పయ్యావుల కేశవ్ తోడ్పాటు అందిస్తున్నాడని, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని బదిలీపై వచ్చిన అధికారులకు, కొత్త సచివాలయం సిబ్బందికి ఎంపీపీ పెద్దన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం వివిధ సమస్యలపై సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 100% సబ్సిడీతో కందులు 80 క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నదాత రూ.20వేలు సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు, రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామి నిధులతో 6 కిలోమీటర్స్ సిసి రోడ్లకు రూ.2.61కు లక్షలు నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టారని, ఎంపీపీ నిధులతో 10 లక్షలతో ప్రభుత్వ వైద్యశాల మరమ్మతులు, 12 కిలోమీటర్లు మండల వ్యాప్తంగా బీటీ రోడ్లు శాంక్షన్ అయినట్లు అలాగే శిర్పి విరుపా పల్లి బీటీ రోడ్ కు నిర్మాణానికిమూడు కోట్ల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఉపాధి హామీ పనుల్లో  మండలం ప్రథమ స్థానంలో ఉందని 3500 వ్యక్తిగత సోఫిట్లకు మంజూరయ్య అన్నారు అలాగే నాయకులు మాట్లాడుతూ మహిళ సంఘాలలో శ్రీనిధి లోన్లు లక్షల్లో తీసుకున్నారని అవి రికవరీ చేయాలని లేదంటే పోలీసు కేసులు పెట్టాలని ఏపిఎం కి తెలిపారు అలాగే వెలుగు ఆఫీస్ నిర్మాణం కోసం 20 సెంట్లు కొనుగోలు చేయగా, 15 సెంట్లలో నిర్మాణం జరిగిందని, మిగిలిన5 సెంట్లు స్థలంచూపించాలని డీటీని అడిగారు, గ్రామంలో ఒక సంఘంలో శ్రీనిధి లోన్లు కట్టకపోతే ఆ గ్రామానికి శ్రీనిది లోన్లు ఇవ్వరన్నారు, నక్కలపల్లి శిరిడి సాయి గుడి నుండి శ్రీరంగాపురం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో జింకలు, చిరుతల బెదడ ఎక్కువ ఉందని రైతుల పంటలను నష్టపరిచే విధంగా ఉందని వీటి పైన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. అలాగే అంగన్వాడి నిర్మాణానికి గత ప్రభుత్వంలో నాడు నేడు కింద కొన్ని వస్తువులను కొనుగోలు చేశారని అవి అధికారులు దగ్గర ఉన్నాయా లేక నాయకుల దగ్గర ఉన్నాయా నాయకుల దగ్గర ఉంటే వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది ముందుగా హౌస్ మ్యాపింగ్ చేయాలని అధికారులకు తెలిపారు డ్రిప్ పరికరాలు అర్హత ఉన్న రైతులకు మాత్రం అందించాలన్నారు. బెలుగుప్ప కేజీబీవీ పాఠశాలలో సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కేశవ్ తో తెలుపమని త్వరలోనే పెంచే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. బెలుగుప్ప ప్రాథమికో ఉన్నత పాఠశాల మరుగుదొడ్లు మరమ్మతులు చేయించాలని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూరవిద్య విధానం) కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న వైస్ ఎంపీపీ పుష్పావతి, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ, ఏఓ పృథ్వి సాగర్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఏవో పృథ్వి సాగర్, ఆర్డబ్ల్యూ జెఈ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్టికల్చర్ అధికారి కృష్ణ తేజ, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, ఈవోఆర్డీ శివరంజని, ఫారెస్ట్ ఆఫీసర్ పెద్దన్న, టిడిపి నాయకులు పంచాయతీ సెక్రెటరీలు, టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల కన్వీనర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సునీల్, వెంకట్ నాయుడు, రామ్మోహన్ చౌదరి మరియు ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం

**-అదానీ కోసం ప్రజలపై భారాలు తగదు**

**-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కార్పొరేట్లకు మేలు చేస్తూ ప్రజలపై భారాలు మోపేలా వ్యవసాయ పంపుసెట్లు గృహాలు, ఇతర వాటికి ఏర్పాటు చేయనున్న స్మార్ట్మీటర్లను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని మండల రైతులకు ప్రజలకు కార్మికలకు పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఆపాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక హమాలీ కార్యాలయంలో మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ స్మార్ట్మీటర్లు బిగించే కార్యక్రమాన్ని ప్రభుత్వం వేగవంతం చేసిందని, అనుమతి లేకుండా, మోసపు మాటలు చెప్పి గృహాలకు బిగించే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని బిగిస్తే ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల కగిలే నష్టాలను గుర్తించి ప్రతి ఒక్కరూ దీనిని అడ్డుకోవాలన్నారు. బిల్లులు వేయడం, విద్యుత్ సరఫరా అంతా కూడా ఆదానీ కంపెనీ చేస్తుందన్నారు. ఒక్కసారి కార్పొరేట్ కంపెనీ చేతుల్లోకి వెళ్తే భవిష్యత్తు మొత్తం ప్రజలు, రైతులు కార్మికులు వారి చెప్పినంత విద్యుత్ ఛార్జీలు చెల్లించక తప్పదన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారా వీటిని తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామ, పట్టణ, కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేసి స్మార్ట్ మీటర్ల వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ చైతన్యం చేస్తామన్నారు. అంతేకాక వివిధ రూపాల్లో స్మార్ట్ మీటర్లు అడ్డుకోవడానికి, అన్ని విద్యుత్ కార్యాలయాల ముందు విద్యుత్ వినియోగదారులతో నిరసనలు, ధర్నాలు చేస్తామన్నారు. రైతులు కార్మికులు ప్రజలందరూ ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు నరసింహాలు, లక్ష్మి రెడ్డి, పురుషోత్తం, కృష్ణ మూర్తి, సిఐటియు మండల కార్యదర్శి బి, బీమన్న హమాలి యూనియన్ నాయకులు మరెన్న, మల్లిఖార్జున్న, వెంకటేశలు, పాతన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ ఆలయంలో మాస శివరాత్రి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా బుధవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు విశిష్ట పూజా కార్యక్రమాలలో భాగంగా అభిషేకలు, కలశ పూజ, రుద్రాభిషేకం, పూజల అనంతరం మంగళహారతి, తీర్థప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమంల అనంతరం వచ్చిన భక్తులకు శ్రీ మంజునాథ స్వామి దేవాలయం కమిటీ వారు ఆధ్వర్యంలో అన్న దానము కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమములు ఉంటాయన్నారు.

## రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రైతులను ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు అన్నారు. తుంగభద్ర హెచ్చెల్సీ జలాలు కణేకల్ చెరువుకు చేరుకున్న సందర్భంగా చెరువుకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పూజ చేసి జలహారతి  నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కణేకల్ మండలంలో హెచ్ ఎల్ సి కింద ఎక్కువ విస్తీర్ణంలో ఆయకట్టు సాగుతోంది. ఈ ఏడాది రైతులందరూ సక్రమంగా పంటలు పండించుకోవాలని, దానికి అనుగుణంగా నీటి సరఫరాకు అధికారులు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించానని, చివరి ఆయకట్టు వరకు సక్రమంగా నీరందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. రైతులకు దశాబ్దాల కాలంగా సేవలందిస్తున్న తుంగభద్ర ఎగువ కాలువ పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారిందని, రైతు కష్టాలు ప్రభుత్వంతో వివరించి అత్యవసర మరమ్మతు పనుల కోసం రూ.35కోట్లతో కాలువ లైనింగ్, బ్రిడ్జిలు, యుటి ల నిర్మాణాలు పూర్తి చేయగలిగామనన్నారు. ఒక పాలేరులాగా రైతుల ఇంట్లో వాళ్లకు అందుబాటులో ఉంటానని, వాళ్ళ కష్టాల్లో, సంతోషాల్లో తోడుగా నిలుస్తానని తెలియజేశారు. రైతుకు ఏ కష్టం రాకుండా చూసుకొనే బాధ్యత తనదేనానీ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచెల్సి ఆయకట్టు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ అనంతరాజులు, చాంద్ భాష,  ఆదర్శ బ్యాంక్ అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ గుప్తా, కన్వీనర్ లాలెప్ప, సుదర్శన్, గోపాలపురం ఆది, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్డిటిని కాపాడుకుందాం...

**-మండల వ్యాప్తంగా కొనసాగుతున్న పోస్ట్ కార్డుల ఉద్యమం...**




**రామగిరి మేజర్ న్యూస్:** భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆర్ డి టి ని కాపాడుకుందాం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పేర్కొన్నారు. బుధవారం రామగిరి మండలంలోని పోలేపల్లి పంచాయతీ నందు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని పోస్ట్ కార్డ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిటి కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా వైద్యం ,విద్య వివిధ రకాలుగ ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి గ్రామస్థాయి నిరుపేదలకు అండగా నిలవాలని కోరుతూ పోస్ట్ కార్డులతో పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఢిల్లీకి పోస్ట్ కార్డులు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రప్ప, ప్రభాకర్ చౌదరి ,శ్రీరాములు, శీన, నారాయణ,కుమార్ బాబు ,మారుతి, ముత్యాలు ముత్యాలప్ప అంజి పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ యోజనపై నేడు చైతన్య సదస్సు

**-డీఈఈ లక్ష్మీనారాయణ**

**-హాజరుకానున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీఎం సూర్య ఘర్ యోజనపై చైతన్య సదస్సు నేడు నిర్వహిస్తున్నట్లు డీఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. చెన్నై కొత్తపల్లి మండలం ఎన్ ఎస్ గేట్ విద్యుత్ ఉపకేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ చైతన్య సదస్సుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు డీఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. చైతన్య సదస్సుకు కావలసిన ఏర్పాట్లను లక్ష్మీనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం , రామగిరి ఏఈ వెంకటేష్ నాయక్, సికేపల్లి ఏఈ రామాంజనేయులు, రామగిరి లెవెన్ నాట్ ఫోర్ అధ్యక్షుడు ఎం. పరమేశ్వర, లైన్మెన్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సర్వసభ్య సమావేశం చక్కటి వేదిక

**- ఎంపీడీవో సాయి మనోహర్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కార అభివృద్ధికి సర్వసభ్య సమావేశం చక్కటి వేదిక అవుతుందని, మండల పరిధిలోని గ్రామాల సమస్యలు పరిష్కరించబడుతాయని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశమును ఎంపీపీ. గిరక రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు తమ మూడు నెలలలో సాధించిన ప్రగతి వివరాలను, ప్రభుత్వ సమాచారాన్ని వివరించారు. అంతకుమునుపు ఎంపిటీసీలు 2024లో మా గౌరవ వేతనాలు రాలేదని, అందుకే సమావేశానికి రాము అని వారు మొండి పట్టడంతో, వారిని ఎంపీడీవో సమిదాయించి సమావేశానికి హాజరుపరిచారు. అనంతరం హామీతో ఎంపిటీసీలు అంగీకరించారు. సమావేశంలో గ్రామాల సమస్యలు ఎన్నో ఎంపిటీసీలు సర్పంచులు ఎంపీపీ, ఎంపీడీవో దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీడీవో సర్పంచుల యొక్క సమస్యలు విన్న తర్వాత మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా నిరాశ నిస్పృహలకు గురి కావద్దని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని మండలంలోని అన్ని పంచాయతీలకు వర్తింపజేయడమే అధికారులుగా మా లక్ష్యము అని తెలిపారు. తదుపరి గొట్లూరు పంచాయతీ ఉత్తమ పంచాయతీగా రాష్ట్రంలో ఎంపిక కావడం పట్ల అందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు అని తెలియజేశారు. అదేవిధంగా అన్ని గ్రామాలు ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చాలని, యోగాను జీవనశైలిగా మార్చుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని, వీధిలైట్ల సమస్యను వెనివెంటనే పరిష్కరించే దిశలో తాము చర్యలు చేపడతామని తెలిపారు. సచివాలయ ఉద్యోగులందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలను కొనసాగించాలని తెలిపారు. అంతేకాకుండా సర్పంచులు, ఎంపీటీసీలు తప్పనిసరిగా తనిఖీలు కూడా చేయాలని తెలిపారు. తగిన సలహాలతో సచివాలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అపోహలకు తాగు ఇవ్వరాదని, సంతోషకరమైన ఆరోగ్యకరమైన ధర్మారముగా మార్చుకుందాం అని వారు విజ్ఞప్తి చేశారు. వర్షాలు ఉన్నందున రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉప్పు నేసిన పల్లి గ్రామానికి వచ్చిన ఒక కోటి రూపాయల నిధులను ఆ పంచాయతీకి మాత్రమే ఖర్చు పెడతామని ఎంపీడీవో స్పష్టం చేశారు. అందరినీ సమన్వయపరిచి అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచులకు వారు కోరారు. ప్రతి పంచాయతీ అభివృద్ధి సర్పంచుల యొక్క కీలకపాత్ర ఎంతో ఉందని తెలిపారు. అభివృద్ధికి సర్పంచులు సహకరించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్లు వేయడానికి తగిన ప్రతిపాదనలు జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఇకనుంచి అన్ని విభాగాల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అట్లు లేనియెడల జిల్లా కలెక్టర్ నివేదిక పంపడం జరుగుతుందని వారు తెలిపారు. ఏ గ్రామంలో కూడా నీటి కొరత ఉండరాదని తెలిపారు. విద్య, వైద్య, నీరు తదితర అంశాలపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో ఉన్నటువంటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ చౌదరి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు చిత్రం విజయవంతం కావాలని బైక్ ర్యాలీ

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హరిహర వీరమల్లు పవన్ కళ్యాణ్ చిత్రం విజయవంతం కావాలని బైక్ ర్యాలీని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జై జనసేన అన్న నినాదాలు మార్మోగాయి. హరిహర వీరమల్లు చిత్రం ఈ నెల 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానున్న సందర్భంగా అత్యంత విజయవంతం కావాలని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ కార్యాలయం నందు అన్నపూర్ణేశ్వరి టెంపుల్ దగ్గర నుండి గాంధీ నగర్ మీదుగా కదిరి గేట్, తేరు బజార్, అక్కడి నుండి రేగాటిపల్లి రోడ్ సాయిబాబా టెంపుల్ వరకు తిరిగి రంగా థియేటర్ దాకా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ ను ధర్మవరంలో ఒకరోజు ముందే అభిమానులతో కలిసి జరుపుకున్నామని ఈ సినిమా ఘన విజయం సాధించటం తథ్యమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సినిమాలలో మొట్టమొదటిసారిగా హరిహర వీరమల్లు సినిమా పాన్ ఇండియా మొత్తం రిలీజ్ కానున్నదన్నారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద కొత్త రికార్డులను సృష్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ బైక్ ర్యాలీలో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులకు న్యాయం చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దళిత, గిరిజన బాలికలపై అత్యాచారం, హత్యలు జరిగితే.. అధికారంలో ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ విమర్శించారు. బుధవారం ఆయన స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి జిల్లా నుంచి ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలు ఎన్నికైన జిల్లాలో దళిత, గిరిజనులకు న్యాయం చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లి గ్రామానికి చెందిన దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరగడంతో... ఆ బాలిక గర్భం దాల్చి ఇటీవల జిల్లా ఆస్పత్రిలో ప్రసవించిందని, బాలిక ఆరోగ్య పరిస్థితిని పరామర్శించేందుకు ఎస్సీ, ఎస్టీ విభాగం నాయకులు వెళితే పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎస్సీ, ఎస్టీ నాయకులను సన్యాసులు అని మాట్లాడడం సిగ్గుచేటు అని, ఎస్సీ రిజర్వేషన్లతో గెలిచి ... ఎస్సీలకు న్యాయం చేయలేక పోతే దళితుల, గిరిజనులకు ద్రోహం చేస్తున్నావని విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా కాలండర్, ఎస్సీ సెల్ సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు అంజి, నగర కార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆలయమునకు నీటి ట్యాంకు వితరణ



**- యువర్స్ ఫౌండేషన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మల్లేపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మల్లేపల్లి మహాలక్ష్మి దేవాలయమునకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణములోని యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత కీర్తిశేషులు వంకదారి సుజాతమ్మ జ్ఞాపకార్థం, భర్త వంకదారి రామచంద్ర గుప్తా వారి కుమార్తెలు నీటి ట్యాంకును వితరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు యువర్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, పిఆర్వో రాధాకృష్ణ, డాక్టర్ బివి సుబ్బారావు, సత్రశాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఒద్దురా బ్రో

**ఈగల్ సెల్ అవగాహన కార్యక్రమం**

**ఈగల్ సెల్, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో %దీజ% వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థుల కోసం అనంతపురం పట్టణం, 3వ రోడ్‌లో గంజా మరియు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ అధికారులు విద్యార్థులకు డ్రగ్స్, గంజా వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, కుటుంబాలపై వచ్చే ప్రభావాలు, భవిష్యత్తుపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. అలాగే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ మరియు గంజా వినియోగం, పంపిణీ, భద్రపరిచినందుకు వచ్చే శిక్షలు, పోలీసులు చేపడుతున్న ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ మరియు ఈగల్ కార్యక్రమాలు గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, ఎవరి ఒత్తిడికీ లోనుకాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని, ఏవైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.“డ్రగ్స్ ఒద్దురా బ్రో” అనే నినాదంతో కొనసాగిన ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.

# బ్లాక్ మెయిలింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**–రిమాండ్ తరలించిన వన్ టౌన్ ఇన్చార్జి సీఐ శ్రీకాంత్.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో నిన్నటి దినం బాధితుడు ఫిర్యాదు మేరకు వంశి అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు అతడు గత కొన్ని రోజులుగా సాఫ్ట్వేర్ ఉద్యోగిని బెదిరిస్తున్నాడని డబ్బులు ఇవ్వాలని నెల నెల ఇవ్వాలని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నాడని వచ్చిన ఫిర్యాదు మేరకు అతనిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ శ్రీకాంత్ తెలియజేశారు.



## హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ సందర్భంగా బైక్ ర్యాలీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో బుధ వారం జనసేన పార్టీ నాయకులతో పాటు పవన్ కళ్యాణ్ అభి మానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ముందుగా పాపాగ్ని నది ఆంజ నేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ చిత్రప టంతో బస్టాండ్ కూడా లి వరకు బైక్ ర్యాలీగా వచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజవర్గం నాయకులు కొట్టు అశ్వర్ధ కుమార్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో తిరు గులేని అభిమానాన్ని చాటుకుంటూ ఇటు రాజకీయ రంగంలోని ప్రజాసేవను ముందు కు సాగుతున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. ధర్మం కోసం పోరాడే యోధుడికథ ద్వారా సమాజంలో ధర్మ సందేశానికి నిదర్శనమే హరిహర వీరమల్లు చిత్రమ న్నారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, యుగంధర్, జనసేన పార్టీ నాయ కులు పవన్ కళ్యాణ్ అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కన్ను మూసిన పరమేశ్వరప్ప



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం నేత్ర పల్లి గ్రామం సీనియర్ పాత్రేయులు పరమేశ్వరప్ప బుధవారం ఉదయం అనారోగ్యంతో అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పరమేశ్వరప్ప వార్త, సాక్షి, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర పత్రికల్లో గత 25 సంవత్సరాలుగా సేవలందించారు. పరమేశ్వరప్ప మృతి పట్ల పాత్రికేయులు ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన మరణం పాత్రికేయ వర్గాల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. పరమేశ్వరప్ప మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ పరమేశ్వరప్ప కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది.

## నాలుగు వాహనాలు సీజ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొరిగల్లు సమీపంలో బుధవారం నిర్వహిం చిన వాహన తనిఖీ లలో భాగంగా అధిక సామర్థ్యంతో ప్రయాణి కులను చేరవేస్తున్న నాలుగు బొలెరో వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసిన ట్లు ముదిగుబ్బ పట్టణ సీఐ శివరాముడు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరే కంగా రవాణా వాహ నాలలో ప్రయాణి కులను చేరవేసిన, అధిక సామర్థ్యంతో ప్రయాణికులతో రాకపోకల నిర్వహిం చిన, అతివేగంతో వాహనాలు నడిపిన, సరియైన రికార్డులు, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలో భాగంగా సీజ్ చేసిన వాహనా లను కదిరి ఎం వి ఐ కార్యాలయానికి తరలించడం జరిగింద న్నారు.వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనిచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ముస్లిం ఐక్యవేదిక కమిటీలు ఏర్పాటు



మడకశిర మేజర్ న్యూస్:అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు.ఈ నెల13 వ తేదిన ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు జాఫర్, మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలలో కూడా ముస్లిం ఐక్యవేదిక కమిటీలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గంలో వివిధ విభాగాల కమిటీలను ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్,సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గౌస్ ఖాన్, ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు ముస్లిం ఐక్యవేదిక విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గా మడకశిర పట్టణానికి చెందిన వసీం బేగ్,ను మడకశిర నియోజకవర్గ అధ్యక్షులుగా దాదాపీర్,ప్రధాన కార్యదర్శి గా షేక్ సిద్ధిక్,భాష కార్మిక విభాగం మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు,గా వాహాబ్, కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడుగా బాబాభాష, యువజన విభాగం మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు,గా షేక్ బాబా, ఫకృద్దీన్,విద్యార్థి విభాగం మడకశిర నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ ఇర్ఫాన్ ను ఏన్నుకున్నట్లు రాష్ట్ర కార్యవర్గం తెలిపారు ఈ సందర్భంగా..నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం ముందుండి నిరంతరం పోరాటానికి సిద్ధం గా ఉన్నామని తెలిపారు.

# గుమ్మగట్ట మండలం పాస్టర్స్ నూతన కమిటీ

### – అధ్యక్షులుగా బీటిపి సవరప్ప, ఉప అధ్యక్షులుగా కలుగోడు మనోహర్



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: దేవుని దయలో ఈరోజు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దైవజనులు రెడ్డివారి నెహ్రమ నా రాజు మరియు కమిటీ ప్రోత్సహంతో గుమ్మగట్ట మండల కేంద్రంలో చర్చి నందు మండల పాస్టర్స్ నూతన కమిటీ అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఈస్ మెంబర్ దైవజనులు లాబన్ సుధాకర్ పాల్గొని నూతన కమిటీని అభినందించడం జరిగింది ధ్యక్షులు బి టి పి ప్రకాష్ ఉపాధ్యక్షులు బేలోడు మోషే అధ్యక్షులు బీటిపి సవరప్ప ఉపాధ్యక్షులు కలుగోడు మనోహర్ సెక్రెటరీ జయ రాములు జాయింట్ సెక్రెటరీ బీటిపీ ప్రభాకర్ ట్రెజరర్ గోనబావి ప్రసాద్ జాయింట్ ట్రెజరర్ యాకోబు ఈ సి మెంబర్స్ రాజు రామంజి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం అయి నది. పట్టుదల కలిగి సమాజంలో మేలు చేయుటలో దేవుడు చూపిన మార్గంలో సాగాలని అధ్యక్షులు ప్రకాష్ తెలిపారు తాలూకా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఐక్యంగా అభివృద్ధి బాటలో సాగాలని తెలియజేశారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరి కృష్ణ మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న వారిని పరామర్శించి సమాజం శ్రేయస్సు కొరకు సంఘాలలో ఐక్యత కొరకు అందరు మంచి మనసుతో పయనించాలని వివరించారు ఈ సందర్భంగా నూతనముగా ఎన్నుకోబడిన కమిటీని వచ్చిన సేవకులు అందరూ సన్మానించడం అయినది మండల నూతన కమిటీ పాస్టర్స్ అందరూ ఇప్పటినుండి మాకు అప్పగించిన బాధ్యతలను భవిష్యత్ కాలంలో మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ఆదర్శవంతులుగా ముందుకు సాగుతామని తెలియజేశారు తదనంతరం గుమ్మగట్ట మండలం ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిసి పాస్టర్స్ అందరూ సన్మానంతో సత్కరించడం జరిగింది . స్వేచ్ఛా యుత వాతావరణ కల్పించాలని మండల తహసిల్దార్ రజాక్ వలి నూతన కమిటీ పరిచయమై శాలువాతో సత్కరించి క్రైస్తవులకు అన్ని గ్రామాలలో సమాధులు తోట స్థలములు మరియు నిర్మాణములను మంజూరు చేయాలని చర్చిలకు పొజిషన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాలని క్రైస్తవ కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని , క్రైస్తవ సమాజానికి పాస్టర్లకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో తాలూకా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏసన్నసెక్రెటరీ సతీష్ డానియల్ ట్రెజరరీ జాన్ పాల్ జాయింట్ సెక్రెటరీ జాన్సన్ జాయింట్ ట్రెజరరీ లక్ష్మన్న మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ మరియు అనేకులు నూతన కమిటీలో పాల్గొని అభినందనలు తెలపడం అయినది.

# గత ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

### – సీఎం, డిప్యూటీ సీఎం, లోకేష్ పై అసత్యపు ప్రచారాలు చేస్తే సహించేది లేదు..
### – మడకశిర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా
### – మీడియా సమావేశంలో ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో రూ.50విలువ చేసే అభివృద్ధి కూడా జరగలేదని వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారం, కుట్రపూరిత రాజకీయాలు అదేవిధంగా సాక్షి పత్రికలలో అసత్యపు ప్రచారాలపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలోని 5 మండలాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంటే చూడలేని వైసీపీ నేతలు అదేవిధంగా సాక్షి పత్రిక నేడు అవాస్తవాలతో ప్రజలను నమ్మించాలని చూడడం దుర్మార్గమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలో తాను ఎమ్మెల్యే అయ్యాక పదివేల ఏడు వందల పది కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు . నియోజకవర్గ ప్రజలందరూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించాలని, వైసీపీ నేతల తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు, సాక్షి అసత్య వార్తలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని కోరారు. తాము చేపట్టిన అభివృద్ధి పనులపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు.. శ్వేతపత్రం పై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి పదివేల ఏడు వందల పది కోట్లను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిపై మండిపడ్డ బీసీ సంఘం నాయకులు..

### – జెసి ప్రభాకర్ రెడ్డికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలందరూ సమానమే..
### – అవినీతి గురించి ప్రస్తావిస్తే బీసీ రంగు పులమద్దు..



**అనంతపురం మేజర్ న్యూస్** : అయ్యా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మీకు ఏం తెలుసని డిపిఓ నాగరాజు గురించి మాట్లాడుతున్నారు . తాడిపత్రిలో అనేక అక్రమ లేఔట్ లో పడ్డాయని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గత 8 నెలల నుండి పలు దఫాలుగా డిపిఓ నాగరాజుకు చెప్పిన ఆయన నుండి ఎటువంటి స్పందన లేదని బీసీ నాయకులు కౌన్సిలర్ జింక లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ బాలసుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవినీతి గురించి ప్రస్తావిస్తే బీసీ రంగు పులమడమేంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ కి డిపిఓ చేసిన అక్రమ లేఔట్ ల గురించి పలుదపాలుగా ఫిర్యాదులు అందజేశారన్నారు. కలెక్టర్,జాయింట్ కలెక్టర్ చెప్పినా ఈయనలో స్పందన లేదు. గత ప్రభుత్వంలో అవినీతి నాయకులు అనేక చోట్ల స్థలాలను కబ్జాలు చేసి వారి పేరు మీదకు వ్రాయించుకున్నారు.ఇదేమి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి సమస్య కాదని, ప్రజల సమస్య పైన కూడా పోరాటాలు చేయకూడదా అని ప్రశ్నించారు. బీసీల పై మీకు ఎప్పటి నుండి ప్రేమ ఉందో మాకు తెలియదు కానీ .బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అందరు మా జేసీ ప్రభాకర్ కు సమానమే అన్నారు. నిత్యం వారితోనే ఆయన ప్రయాణం. నేను రెండు దఫాలుగా కౌన్సిలర్ గా ఎన్నికయ్యానని, అంతేగాక మా చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి బీసీలకు ఎప్పుడు పెద్దపీట వేశారు అనేందుకు నేనే నిదర్శనమని జింక లక్ష్మీదేవి అన్నారు. 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో తాడిపత్రికి ఎంతగానో సేవలందించారు. మరెన్నో నిర్మాణాలు చేపట్టారు.మీరు మొదటిసారి ఎమ్మెల్యే ఇప్పుడు తాడిపత్రి గురించి మాట్లాడుతానంటే కుదరదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జింక లక్ష్మీదేవి,మాజీ కౌన్సిలర్ బాలసుబ్రహ్మణ్యం, ఫకృద్దీన్, విఆర్ఓ మునయ్య, బుజ్జి, బాబు, జక్కా రమేష్, ఆది శేషయ్య, కోన రంగా నాయకులు,ఆది యాదవ్, అశోక్, రవిశంకర్ నరసింహులు, జానపాటి శంకర్, వద్ది నాగ రంగయ్య, విజయ్, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ ,జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాల పోస్టర్లను శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 4,5వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యా రంగంలోని సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం కోసం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, అమృత రాజ్, నందకిషోర్, చరణ్, భాస్కర్, బాబు, నవీన్, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - ఎస్సై రాజశేఖర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :నిత్యం ప్రయాణికులను చేరవేసే ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్నం ఎస్సై రాజశేఖర్ ఆటో డ్రైవర్లకు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పట్నం స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను చేరవేసే సమయంలో అధిక వేగం, అధిక లోడుతో వెళ్లరాదని, వాహనాలను ఓవర్టేక్ చేసే సమయంలోనూ, జనసాంద్రత అధికంగా ఉన్న ప్రదేశాలలో, రహదారి జంక్షన్లలో ను, అధిక వేగంగా వాహనాలు వస్తున్న సమయంలో ఆటో డ్రైవర్లు సంయమన ముతో వ్యవహరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు క్షణ కాలం నిర్లక్ష్యం వహిం చిన విలువైన ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని, వికలాంగులుగా మారే పరిస్థితి నెలకొంటుందన్నారు. నిర్లక్ష్యం కారణంగా జీవనోపాధి కల్పించాల్సిన డ్రైవింగ్ ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందన్నారు. వాహనాలు మరమ్మతుకు గురి అయిన రహదారి ప్రక్కన వాడిని నిలిపి రక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహన రికార్డులు, లైసెన్సులు, యూనిఫాం కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వలస కార్మికులకు న్యాయం చేయండి

### - కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్

హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మండలం గొల్లపురం పారిశ్రామిక మండలంలోని "బ్లూ గోల్డ్ స్టిల్స్" అను పరిశ్రమలో నిన్నటి రోజు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రోలింగ్ మిల్ విభాగంలో విధి నిర్వహణలో ఉన్నటువంటి వలస కార్మికుడు అనుప్ దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో అతని కుడికాలు తెగిన విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచారనీ ఈ కార్మికుడికి ఈఎస్ఐ, పిఎఫ్ ఏమీ లేదని తెలిసింది. ఈ కార్మికుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గుండా జిల్లాకు చెందిన వాడని తెలిసింది. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని రహస్యంగా బెంగళూరులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో యాజమాన్యం వారు చికిత్స చేస్తున్నారు అని తెలిసింది. తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ ఈ పారిశ్రామికవాడలో ప్రధానంగా స్టీలు పరిశ్రమల్లో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా యాజమాన్యాలు బయటికి రాకుండా జాగ్రత్త పడుతూ వలస కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. బ్లూ గోల్డ్ స్టీలు పరిశ్రమలో తీవ్రంగా గాయపడి అంగవైకల్యం కు గురి కాబడిన వలస కార్మికుడు అనూప్ కు మంచి చికిత్స చేయించి , కోలుకొనేవరకు జీతాన్ని చెల్లిస్తూ, కార్మిక చట్టం ప్రకారం తన అంగవైకల్యానికి నష్టపరిహారం చెల్లించాలని ఈ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు , ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ వారు పరిశీలించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట, సజ్జలకాలువ గ్రామ సేవా కేంద్రం పరిధిలో సమాచార హక్కు చట్టం 2005 పై వ్యవసాయ శాఖ ఏవో వెంకటకుమార్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అందిస్తున్న సేవలలో, పథకాల గురించి , కార్యాలయ సమాచారం గురించి వివరాలు కావాలంటే సమాచార హక్కు చట్టం కింద వివరాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ కూడా సమాచార హక్కు చట్టాన్ని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ పంటలు సాగులో పాటించాల్సిన మెలకువలను సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యు.భాగ్యశ్రీ , ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు, ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మద్యం అంటూ రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే!!

### - వేధించేందుకే మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ - మైనార్టీ నేతల విమర్శ



అనంతపురం, మేజర్ న్యూస్ : దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడు కు మాత్రమే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్,మహిళా నాయకురాలు కమార్ తాజ్ లతో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని విమర్శించారు.ఎలాంటి అవినీతి మచ్చలేని 3 సార్లు ఎంపీగా వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై ఆధారాలు లేకున్నా అక్రమ కేసు పెట్టారన్నారు.లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నారని,వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్ లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్ కు ఆస్కారం ఎక్కడ ఉందన్నారు.నేడు కూటమి నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,24 గం. లు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్ముతూ,విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిట దోచుకుంటు స్కామ్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారని,జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడం లేదని విమర్శించారు.కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నటకమే ఈ అక్రమ అరెస్టులు అని విమర్శించారు.లేని మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్ట్ చేసుకుంటూ పోతున్నారన్నారు.ఎల్లో మీడియా చంద్రబాబు దర్శకత్వంలో జరుగుతున్న అరెస్ట్ లేనని విమర్శించారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్,కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,అభా సాలెహా,కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్ ,ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా,నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్ ,గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్ ,మహబూబ్ బాషా ,ఆదామ్,అబ్బాస్,నిజాం,ఆసిఫ్,హుస్సేన్ పీరా,తబ్రేజ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్‌లో సుపరి పాలనలో తొలి అడుగు టిడిపి ఇంటింటికీ కార్యక్రమం



హిందూపురం మేజర్ న్యూస్: -ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక పట్టణం లోని నాలుగో వార్డ్ త్యాగరాజు నగర్ నందు క్లస్టర్ ఇంచార్జ్ అమర్నాథ్, వార్డ్ ఇంచార్జ్ అశోక్ ఆధ్వర్యంలో సూపరిపాలన లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలైన ప్రైవేటు ,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం, వృద్ధులకు, అవ్వ తాత లకు 4 వేల రూపాయలు పెన్షన్ , ఉచితంగా మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు, త్వరలో అమలు కాబోతున్న అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ పథకాల గురించి వివరించారు. ఇది మంచి ప్రభుత్వమని వార్డ్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బూత్ ఇన్చార్జులు విజ్జి బాబు, బుడ్డప్ప, ఐటీడీపీ నిఖిల్, నవీన్ ,మూడో వార్డు భాష ,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయండి..సిపిఎం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వెంటనే వీధి ధీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వెంటనే గ్రామాలలోని సమస్యలను గుర్తించాలని తెలియజేశారు.మండల పరిధిలోని అనందరావుపేట గ్రామంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రామదాసు, లక్ష్మీనారాయణ,పెద్ద కుల్లాయప్ప,నాగేంద్ర,కుళ్ళాయి స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హార్టికల్చర్ కంపెనీ ద్వారా భూమి కొన్నాను అమ్మినాను..

### - డైరెక్టర్ ప్రభాకర్ యాదవ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 2017లో గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్లు ముదిగుబ్బ మాజీ ఎంపీపీ ఆది నారాయణ, పల్లె రఘునాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వై అరుణమ్మలతో 160 ఎకరాలు అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసుకుని 102 ఎకరాల భూమిని విక్రయించానని గుంతకల్లుకు చెందిన గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి ప్రభాకర్ యాదవ్ అనంతపురం నగరంలోని సప్తగిరి బల్లాలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెనుగొండ సమీపాన కియా వచ్చిన తర్వాత గ్లోబుల్ ఆర్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 250 ఎకరాల్లో 160 ఎకరాలు అగ్రిమెంట్ మీద కొనుగోలు చేసుకున్నానని. 2018 మార్చిలో 161. 92 సెంట్లు గల భూమికి రీజలైజేషన్ రైట్స్ ఇచ్చారన్నారు. 2018లో రిజలైజెషన్ చేసుకున్న తర్వాత 102 ఎకరాలు ఇతరులకు అగ్రిమెంట్ మీద భూమి నుంచి అమ్మడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల కోర్టు నుంచి స్టే వచ్చిందన్నారు. నలుగురు డైరెక్టర్లు నుంచి భూమిని కొన్నానని తెలిపారు. ఫేక్ సంతకాలతో ఆదినారాయణ అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ఈరలక్కప్పకు లేదు.

### - మండల టిడిపి నాయకులు

అగళి మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారని మండల టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. యేడాది కాలంగా నియోజకవర్గం లోని 5 మండలాల్లో సిసి రోడ్లు, తల్లికి వందనం, మెడికల్ బిల్లులు, హైవే రోడ్డు, తదితర అభివృద్ధి పరుగులు పెడుతుంటే చూడలేని గుడ్డి వైసీపీ నేతలు, అవాస్తవాలతో ప్రజలను నమ్మించాలని చూడడం దుర్మార్గమని మండిపడ్డారు. వైకాపా నాయకులు నిరూపించకపోతే రాజకీయ సన్యాసం పుచ్చుకుంటారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, కెంచు యాదవ్,శివన్న తదితరులు పాల్గొన్నారు.



## అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు పాత్రికేయుల ఫిర్యాదు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఓ పాత్రికేయుడు పై పీట్లసుధాకర్ అనుచిత వ్యాఖ్యలతో దుర్భా షలాడడంతో బుధవారం దానికి పోలీస్టేషన్లో ఎస్ హెచ్ ఓ రమేష్ నాయక్ కు పాత్రికేయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల మండల కేంద్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించగా.. కార్యక్రమంలో తాను పాల్గొనాలని తన పేరు ఎందుకు రాయలేదంటూ పాత్రికేయుడు కుంచపు శ్రీనివాసులపై దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు పాత్రికేయులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో పాత్రికేయులు బాబా ఫక్రుద్దీన్, రంగప్ప, లక్ష్మన్న, గోపీనాథ్ రెడ్డి, భుజంగరావు, చంద్రశేఖర్ రెడ్డి, మహబూబ్ బాషా, మౌలాలి, ఆనంద్, మహబూబ్ బాషా ఉన్నారు.

## నల్లమాడలో సుపరిపాలనపై ఇంటింటా ప్రచారం



నల్లమాడ, మేజర్ న్యూస్ :తెలుగుదేశం ప్రభుత్వ సంవత్సర పాలన పూర్తయిన సందర్భంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చి.. సుపరిపాలన తొలి అడుగు ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నల్లమాడ పోలీస్ స్టేషన్ వెనుక వీధిలో తెదేపా పార్టీ నాయకులు, సర్పంచ్ భారతి చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా నాయకులు బుట్టి నాగభూషణ్ నాయుడు, మైలే రామచంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి, నితీష్ కుమార్ నాయక్, సోను లు ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని, రాబోవు కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి సాయి శక్తుల కృషి చేయనున్నట్లు వివరించారు. మండల కేంద్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్, డ్రైవర్ నరసింహులు, ఏ ఎల్ నరసింహులు, అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు పాత బకాయిలను చెల్లించాలి

### – ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుల డిమాండ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో చేనేత కార్మికులకు పెండింగ్లో ఉన్న పాత బకాయిలను చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జాయింట్ డైరెక్టర్కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు న్. శ్రీరాములు కార్యదర్శి కే. గోవిందులు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది కార్మికులు తమ జీవనాధారంగా చేనేత రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. రైతుల తర్వాత దేశంలో అతిపెద్ద ఆధారిత రంగం. అయినా ప్రభుత్వ దృష్టిలో చేనేత రంగం కనిపించట్లేదు.గత ప్రభుత్వ హయంలో సంవత్సరానికి రూ.24,000 మద్దతు అందించేవారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల సమయంలో రూ. 36, 000 ఇస్తామని' హామీ ఇచ్చిందన్నారు. కానీ అది అమలుకాలేదు. కార్మికులు నిరీక్షణలో ఉన్నా ప్రభుత్వం స్పందించడంలేదు."చేనేత మగ్గాలకు 200 యూనిట్ ఉచిత కరెంట్ ఇవ్వాలన్న హామీ కూడా కేవలం మాటలకే పరిమిత మైందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నప్పటికీ, పాత బకాయిలు విడుదల చేయడం లేదు,సొసైటీలకు సహకారం లేదు,అవినీతిపరుల చట్టపరమైన చర్యలపై మౌనం వహిస్తున్నారన్నారు .ఇది పూర్తిస్థాయి అన్యాయమన్నారు. చేనేత కార్మికులకు వెంటనే బకాయిల చెల్లింపులు జరపాలి,చేనేత సొసైటీలపై సమగ్ర విచారణ చేసి అవినీతిపరుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో వివిధ మండలాల నుంచి వచ్చిన కార్మికులు, సంఘ నాయకులు, పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దెయ్యాల పోతప్ప కుటుంబాన్ని పరామర్శించారు. భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శోకసంద్రంలో ఉన్న మృతుడు పోతప్ప సతీమణి గంగమ్మ ను వారు ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో కాలు దెబ్బతిన్న కొంగటి పెద్దన్న ను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఇటీవల మృతి చెందిన వెంకట్రాంరెడ్డి వడ్డే దాసన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాలను పరామర్శించి వారికి మేమున్నామని మీ వెంట అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డి టిడిపి నాయకులు గంగాధర్ ,జానకంపల్లి టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,మురళి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోండి

### – కూడేరు మండలం బ్రాహ్మణపల్లి ఎన్సిసి క్యాంపులో సైబర్ నేరాలపై అవగాహన



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : కూడేరు మండలం బ్రాహ్మణపల్లి ఎన్సిసి క్యాంపులో సైబర్ నేరాలపై ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాలతో ఎన్సిసి క్యాంపులో ఎన్సీసీ కేడెట్లకు సైబర్ మోసాలపై అనంతపురం సైబర్ విభాగం పోలీసులు అవగాహన చేశారు. ప్రస్తుత పరిస్థితులలో చోటు చేసుకుంటున్న పలు సైబర్ నేరాలపై నిపుణులైన సైబర్ సెల్ పోలీసులు వివరించారు. ముఖ్యంగా... కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? నేరం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ ఫలితాలు వస్తాయి, ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? మొదలగు విషయాలపై కేడెట్లను చైతన్య పరిచారు. అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది మెర్సీ, పుష్పా ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సదుపాయాలను కల్పించండి..

### – పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు బాబావలి

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ముక్కడి పేట లో ఉన్న ప్రభుత్వ బాలుర బిసి పాఠశాల వసతి గృహాన్ని పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బాబావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ,మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ,హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అనుదీప్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర పట్టణ నాయకులు నాసిర్ ,సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో పెయింటర్ మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీలోని ఎద్దులవాండ్లపల్లి గ్రామానికి చెందిన పెయింటర్ కదిరి గారి ఆక్కులప్ప ( 40) సంవత్సరాలు రెండు రోజులుగా అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన ఆక్కులప్ప పెయింటర్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని, ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్నారు. మృతునికి భార్య, కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### – సిపిఐ నాయకులు ఎంపీడీఓకు వినతి

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మేజర్ పంచాయతీ లో చేయని పనులకు అక్రమ బిల్లులు చేయించుకున్న, చేయడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం సిపిఐ నాయకులు ఎంపీడీవో వీర్రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికి మేజర్ పంచాయతీలో ఇటీవల పనులు చేయకుండా చేసినట్లు దొంగ బిల్లులు చూపించి నిధులు మంజూరు చేయించుకున్న నాయకులపై, బిల్లులు మంజూరు కి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వీర్రాజుకు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

